## కాంగ్రెస్ విజయం పట్ల టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి

### కృతజ్ఞత భావంతో టిడిపి కార్యాలయానికి మంత్రి పొంగులేటి




2 లో..


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 02, ఫిబ్రవరి 2024





# మిరప సాగులో మిగులేది..?



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** కొండంత ఆశతో రెక్కలు ముక్కలు చేసుకొని ఆరుగాలం కష్టపడిన మిరప రైతులకు పెట్టుబడి భారం, కూలీల కొరత లాంటి ప్రతికూల పరిస్థితులు, తగ్గిన గిట్టుబాటు ధరలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వాణిజ్య పంటల పై ఆధారపడి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేస్తే లాభాల మాట పక్కన పెడితే నష్టాలు మాత్రం వారిని వదిలి పెట్టడం లేదు. దీంతో చేసిన పెట్టుబడి అప్పులు ఎలా తీర్చాలో పాలుపోక, మరల సాగు చేసినా ఇదే పరిస్థితి వస్తుందేమోననే నైరాశ్యంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

- దొరకని కూలీలు... దొరికినా ఖరీదే!
- నెలల తరబడి చేలల్లోనే పంట... తాలుగా మారిన వైనం
- తగ్గిన గిట్టుబాటు ధరలు.. నైరాశ్యంలో రైతులు

2 లో..

### ఇసుక అక్రమ రవాణాకు వెళ్తున్న

# లారీలు పట్టివేత





2 లో..

**అక్రమంగా ఇసుక తోలకాలు జరిపితే కఠిన చర్యలు : వైరా ఏసీపీ అబ్దుల్ రెహమాన్**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** అక్రమ ఇసుక తోలకాలను జరిపేందుకు వెళ్తున్న నంబర్ ప్లేట్లు లేని మూడు లారీలను సీజ్ చేసినట్లు వైరా ఏసీపీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. రాత్రివేళల్లో ఆంధ్రా నుంచి ఖమ్మంకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున సరిహద్దు పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు గానూ గురువారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. మండల పరిధిలోని మధిర క్రాస్ రోడ్డు వద్ద నంబర్ ప్లేట్లు లేని మూడు లారీలు కనిపించగా విచారణ నిర్వహించారు.

## గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో**
సిటీలోని దంసలా పురం రైల్వే బ్రిడ్జి కింద ఎక్సైజ్ శాఖ స్టేషన్ వన్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీ నిర్వహించగా కేజిన్నర గంజాయి తో పాటుగా





# "పూతలేని మామిడి"

**సూర్య ఖమ్మం ప్రతినిధి.** ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలోని మామిడి తోటల్లో పూత కనిపించడం లేదు ప్రతి ఏటా డిసెంబర్ జనవరి నెలలో మామిడి తోటలు పూతతో నిండిపోవడంతో పాటు సంక్రాంతి పండుగ కల్లా పిందెలు కాసి కళకళలాడేవి కానీ ఈ ఏడాది పండుగ వెళ్ళిపోయిన తరువాత కూడా పూత జాడ కనిపించడం లేదు తోటలోని చెట్లకు ఇగురు పూతలేక వెలవెలబోయి కనిపిస్తున్నాయి

2 లో..

## ఓ ఆడకూతురు కన్నీటి గాధ

-బాల్యంలోనే బాధలు-పిల్లలకు పట్టెడన్నం పెట్టె దిక్కు లేదు
-గూడు లేదు నిలువ నీడ లేదు-కలెక్టర్ గారు దయచూపరు
-రెండు కిడ్నీలు పోయి డయాలసిస్ వ్యాధితో భర్త
-ఆపన్న హస్తం ఎవరందిస్తారో అని ఎదురుచూస్తున్న భార్య.

6 లో..



**మణుగూరు/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**
-ఏ ఆడపిల్లకు ఇలాంటి కష్టాలు ఎన్నడూ రావొద్దని ,పిల్ల బాల్య వయస్సులో ఉండగానే తండ్రి మంచాన పడితే వచ్చే కష్టాలు చెప్పటానికి సరిపోవు.
వివరాల్లోకి వెళితే

## నెంబర్ ప్లేట్ లు లేని మూడు అక్రమ రవాణా ఇసుక లారీలు సీజ్



2 లో..



## చేతి పంపును ఉపయోగపడే విధంగా అధికారులు దృష్టి సారించండి

మిగతా 2 లో....

# కార్యదర్శుడు

-తప్పుడు ధ్రువపత్రాలతో ఇంటినెంబర్లు ..!?
-సర్వే నంబర్లు మార్చి పర్మిషన్లు
-అక్రమార్కులకు అండగా కార్యదర్శుడు
-కార్యదర్శుడికి అండగా ఓ ఉన్నతాధికారి
-ఆరోపణలు వెలువెత్తుతున్న పట్టించుకోని వైనం
-ఈ పంచాయితీ నుండి ఉన్నతాధికారికి ముడుపులు బాగానే .!!



6 లో..

# మిరప సాగులో మిగులేది..?

**మిరప సాగులో మిగులేది...?**

మిరప పంట పైనే ఆశలు పెట్టుకున్న రైతులకు ఈ ఏడాది పెట్టుబడి మరింత భారంగా మారింది. ఎకరం మిరప పంట సాగుకు నారు, ఎరువులు, పై మందుల రూపంలో పెరిగిన ధరలను బట్టి దాదాపు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టారు. మిరప పంట ఆరంభ దశలో రైతుల్లో ఆశలను రేకెత్తించినా, వాతావరణ పరిస్థితుల వలన పంటకు పలు రకాల తెగుళ్లు సోకి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడింది. పైరును కాపాడుకునేందుకు అత్యదికంగా ఎరువులతో పాటు పై మందులను వాడాల్సిన పరిస్థితి నెల కొంది. దీంతో అనుకున్న దిగుబడులు రాక, వచ్చినా గిట్టుబాటు ధరలు లబించక , తద్వారా అప్పుల ఊబిలొ చిక్కి చిత్తవుతున్నాడు.

**దొరకని కూలీలు...దొరికినా ఖరీదే!**

ఇక కూలీల విషయానికి వస్తే ఈ సమస్య రైతులకు ఎప్పుడూ లేని తలనొప్పిగా మారింది. గ్రామాల్లో రైతులందరి మిరప పొలాలు ఒకేసారి కోతలకు రావడంతో కూలీల కొరత ఏర్పడింది. ఈ సమస్యను ఆసరాగా చేసుకున్న కూలీలు దినసరి కూలీ ధరలను పెంచారు. ఒక్కొక్కరికి రూ.400, అదనంగా ఆటో చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో దిక్కు తోచని రైతులు వారు అడిగినంతా ఇస్తున్నారు. అడిగినంత కూలీ ఇచ్చినా కూడా కూలీల కొరత ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుంచి అదనపు ఖర్చులతో కూలీలను గ్రామాలకు తీసుకొచ్చి తోటల్లో పనులు చేయిస్తున్నారు. దింతో క్వింటా మిరపకాయల కోతకు కూలీల ఖర్చు రూ. 6వేలు, తాలుకాయ ఏరినందుకు గానూ మరో 2వేలు కలిపి 8వేలు ఖర్చు వస్తుంది. గతంలో ఎన్నడు లేని విదంగా ఈ ఏడాది క్వింటా మిరపకాయ కోత కోసం అత్యదికంగా ఖర్చు చేయడం రైతులకు తలకు మించిన భారంగా మారింది.

**నెలల తరబడి చేలల్లోనే పంట..**

**తాలుగా మారిన వైనం**

మిరపతోటలు కోతలకు రాగానే సకాలంలో ఏరితే రైతుకు నష్టం ఉండదు. కాని కూలీలు దొరకని కారణంగా నెలల తరబడి పంట చేలల్లోనే ఉండటం వలన తాలుకాయగా మారడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఏరినందుకు కూలీ ఖర్చులు క్వింటాకు రూ.8వేలు కాగా, తాలుగా మారిన పంట తక్కువ ధరకు అమ్ముడు పోవడంతో కూలీల ఖర్చు కూడ రావడం లేదు. గార్లపాడు గ్రామానికి చెందిన కాపా లక్ష్మీనారాయణ 7 ఎకరాల్లో మిరప పంటను సాగు చేయగా ప్రకృతి వైపరీత్యాల వలన పంట దెబ్బతింది. ఎకరానికి 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి రాగా, కూలీల కొరతతో సకాలంలో ఏరనందుకు మొత్తం మిరప పంట తాలుగా మారింది. కూలీల ఖర్చు మాత్రం క్వింటాకు రూ. 8వేలు వచ్చిందని ,పెట్టిన పెట్టుబడులకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇదిలా ఉండగా కల్లాల్లో ఉన్న మిరప పంటను ప్రస్తుతం రూ.16 వేలకు దళారులు అడుగుతున్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు ,కూలీల రేట్లతో పోల్చుకుంటే ఇప్పుడున్న గిట్టుబాటు ధరలతో రైతన్నకు మిగిలేదేమీ లేదు.

## కాంగ్రెస్ విజయం పట్ల టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 1 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ, సమాచార మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి టిడిపి కార్యాలయానికి విచ్చేసి కృతజ్ఞతా సభా సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా కార్యాలయంలోని అన్న ఎన్టీఆర్ విగ్రహానికి రామనాథం పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టిడిపి కార్యాలయానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు అసెంబ్లీ ఎలక్షన్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విజయ దుందుభి మోగించి వారి సత్తా చాటారన్నారు రాష్ట్ర ప్రజల కోరిక మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజల కోరిక తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలుపరచుటలో తమ పాత్ర పోషించి సంపూర్ణంగా పథకాలు విజయవంతం అయ్యేలా చేయాలన తెలంగాణ తెలుగుదేశంపార్టీ తరపున మంత్రివర్యులను కోరుతున్నామన్నారు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించి రాష్ట్ర ప్రజలకు అండదండలుగా పాలన కొనసాగిస్తే తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు అభిమానుల మద్దతు మీకు మీ పార్టీకి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు అనంతరం పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలని రాజకీయంగా తెలుగుదేశంపార్టీకి ఏమీ లాభం లేకపోయినా ప్రజల అభీష్టం మేరకు మాకు మద్దతు తెలిపారు రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్లు పూర్తి మద్దతు తెలిపారని తెలంగాణ ప్రజలు ఏది కావాలనుకుంటున్నారో అదినెరవేరిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదమర్చి నిద్రపోయారేమో కానీ తెలుగు తమ్ముళ్లు మాత్రం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే వరకు ఎక్కడా నిద్రపోలేదని దాని ఫలితం గత ప్రభుత్వ అహంకారాన్ని పూరిత నిర్ణయాలకి చరమగీతం పాడామని అన్నారు జాతీయ నాయకులు పెద్దలు నారా చంద్రబాబు కు లోకేష్ బాబుకు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యవర్గ సభ్యులు తెలుగు తమ్ముళ్లకు నా తరపున కాంగ్రెస్ పార్టీ తరపున మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు వారు చేసిన సహకారాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదని అన్నారు మీరు వేరు కాంగ్రెస్ పార్టీ వేరు కాదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోమన్నారు భవిష్యత్ రాజకీయాల్లో మనందరం కలిసి ప్రయాణం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, పారుపల్లి సురేష్, ఖమ్మం పార్లమెంట్ కమిటీ సభ్యులు, మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, రాష్ట్ర నాయకులు బి.వి రాఘవులు, నాగండ్ల మురళి, చుండూరు రాజేశ్వరి, వాసిరెడ్డి భాస్కర్ రావు, మల్లెంపాటి అప్పారావు, వడ్డెం విజయ్, రంజిత్, మీగడ రామారావు తదితరులు పాల్గొన్నారు

## "పూతలేని మామిడి"

ఇదే పరిస్థితి కొనసాగితే మామిడి పంట దిగుబడి గణనీయంగా పడిపోతుంది సంక్రాంతి తర్వాత కూడా పూత వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నప్పటికీ అది నిలిచే అవకాశం తక్కువ వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు పొగ మంచు వర్షాలు సరిగా కురవకపోవడం ఉష్ణోగ్రతల్లో భారీగా ఎచ్చుతగ్గులు, సాధారణంగా శీతాకాలంలో రాత్రి వేళల్లో చలి పగటిపూట వేడి వాతావరణం ఉంటుంది కానీ ఈ సీజన్లో పగలు కూడా చలి వాతావరణ ఉండటం దీనికి కారణాలుగా శాస్త్రవేత్తలు ఉద్యానవన శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు జిల్లాలో 33 వేల ఎకరాల్లో మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు ఎకరా విస్తీర్ణంలో 100 నుంచి 150 వరకు మొక్కలు నాటుతారు పంట చేతికి వచ్చే సమయానికి 30 వేల నుంచి 40,000 వరకు పెట్టుబడి ఖర్చు అవుతుంది ప్రస్తుత సీజన్లో తోటల్లో వందల సంఖ్యలో చెట్లు ఉన్నప్పటికీ ఒకటి రెండు చెట్లు మాత్రమే పూత కనిపిస్తుంది పరిస్థితులను చూస్తే పెట్టిన పెట్టుబడి కూడా ఈసారి చేతికొస్తుందో లేదోనని రైతులు దిగులు చెందుతున్నారు సాధారణంగా మామిడి చెట్లకు పెద్దగా సస్యరక్షణ చర్యలు చేపట్టకుండానే సీజన్లో పూత పూసి కాయలు కాస్తాయి అలాంటిది ప్రత్యేక పరిస్థితులు నెలకొన్న ఈ సంవత్సరంలో ఉద్యానవన శాఖ అధికారులు చూచన మేరకు తోటలో అనేక సస్యరక్షణ చర్యలు చేపట్టినా పూత కనిపించడం లేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు ఏటా మామిడి వ్యాపారులు పూత దశలోనే తోటలను కొనుగోలు చేస్తారు ఈ ఏడాది పూత సరిగా లేకపోవడంతో తోటలు కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు గడిచిన కొన్ని సీజన్ల నుంచి మామిడి రైతులు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి తమను నష్టాల నుంచి గట్టెక్కించాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు

## ఆగి ఉన్న కారు ఢీకొన్న మరో కారు

### కారులో ఉన్న మహిళకు యువకుడికి గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వియ్యం బంజర జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళకు, యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మం నుండి కారులో గ్రామానికి వెళుతున్న క్రమంలో వియ్యం బంజర సెంటర్ రోడ్డు ప్రక్కన టిఫిన్ చేద్దామని కారును ఆపి ఉండగా సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం కివైపుకి వెళుతున్న గుర్తుతెలియని కారు ఢీ ఆగకుండా వెళ్లిపోయింది. కారులో కూర్చుని ఉన్న తన్నీరు శీను, ఎర్ర గొర్ల కవిత అలియాస్ కోటమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి. కేఎం బంజర్ గ్రామానికి చెందిన తన్నీరు శ్రీను భార్య పార్థసారథి పురం గ్రామానికి చెందిన ఎర్రగొర్ల కవితలు ఖమ్మం లోని ఆస్పత్రికి వెళ్లి తిరిగి వస్తూ టిఫిన్ కి రోడ్డు ప్రక్కన ఆగడంతో ప్రమాదం చోటుచేసుకుంది. కారులో నాలుగు నెలల బాలుడు, 8 సంవత్సరముల రిషి అనే బాలుడు ఉన్నారు. పిల్లలిద్దరికీ ఇటువంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వియ్యం బంజర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గంజాయి పట్టుకున్న ఎక్సైంజ్ పోలీసులు

నలుగురు వ్యక్తులు పట్టుబడ్డట్లు సీఐ కె. రాజు తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం సిటీలోని ఎన్ ఎస్టీ రోడ్డు,జడ్పి సెంటర్ ,ఖమ్మం రూరల్ మండలం గుర్రాల పాడు,తెల్దారీ పల్లి కి చెందిన జి.నరేష్,జి.యస్వంత్,డి.వీర ప్రసాద్,బి.వీరబాబు ముఠాగా ఏర్పడి గంజాయిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరు ఆంధ్రప్రదేశ్ లోని చింతూరు ప్రాంతానికి వెళ్లి కేజీ గంజాయిని 5 వేలకు కొనుగోలు చేస్తారని చెప్పారు.అలా తీసుకొచ్చిన గంజాయిని ఖమ్మం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ 50గ్రాములు,100 గ్రాముల గంజాయి ప్యాకెట్లు తయారు చేసి వేయి నుంచి 2 వేల వరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.ఈ తనిఖీలో ఎస్సై లు షేక్.రబ్బానీ,లత,సిబ్బంది రామారావు,శశికాంత్,రమేష్,రవి,నరేష్,మారేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

చేతి పంపును ఉపయోగపడే విధంగా

## అధికారులు దృష్టి సారించండి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్** ఫిబ్రవరి 1 రఘునాధపాలెం మండలం జింకలతండా క్రాస్ రోడ్ లోని గతంలో చేతిపంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ క్రమంలో రఘునాధపాలెం గ్రామపంచాయతీ పరిధి నుండి జింకల తండా వరకు సెంట్రల్ లైటింగ్ డివైడర్ ఏర్పాటుచేసి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న చేతి పంపు దిగువకు ఉండిపోవడం వల్ల నిత్యం మూడు ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఉండటం వల్ల అనేకమంది ఈ చేతి పంపు దగ్గరకు రావడం జరుగుతుంది చేతి పంపు కిందికి ఉండటం వలన ప్రజలు మంచినీళ్లు తాగటానికి జింకల తండా నుండి ప్రజలు క్యాన్ల రూపంలో నీళ్లు పట్టుకోవడానికి ఎంతో మంది ఇక్కడికి వస్తున్నారు ప్రజలకు చేతిపంపును అందుబాటులోకి తెచ్చి పాదచారులకు వాహనదారులకు ఉపయోగపడే విధంగా చేతిపంపును పైకి లేపి గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి ఆదుకోవాలని తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు

## నెంబర్ ప్లేట్ లు లేని మూడు అక్రమ రవాణా ఇసుక లారీలు సీజ్

ఆంధ్రాలోని నందిగామ రీచ్ కి వెళ్లేందుకు సిద్ధం చేసుకున్నట్లు తేలింది. రాత్రివేళల్లో ఆంధ్రా ప్రాంతంలోని పలు ఇసుక రీచ్ ల నుంచి అక్రమంగా తెలంగాణాకు బోనకల్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నట్లు తమకు సమాచారం అందినట్లు ఏసీపీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ తోలకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తోలకాలు జరిపే క్రమంలో ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరా లకు దొరకకుండా, పోలీసులు విధించే చలానాల నుంచి తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్లు లేకుండా లారీలను సిద్ధం చేసుకున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. ఈ సంఘటనకు సంబందించి బండి కొండలరావు, చలమల సుమంత్ , యాత్ర మహేందర్, సతీష్ సుదర్శన్ లపై పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి లారీలను సీజ్ చేసినట్లు ఏసీపీ రెహమాన్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు బాధ్యతాయుతంగా కృషిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో



పదవతరగతి పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతలు నిర్వహణతో పాటు ఏ ఏ పాఠ్యాంశంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయ సబ్జెక్టుల ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణనిచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించాలని వారితో ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టులో అర్థం కాని విషయాన్ని గమనించి వారి సందేహాలను నివృత్తి చేసి ప్రోత్సహించాలన్నారు. నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు, ప్రాధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.

# అధికారం ఉన్న,అహంకారం లేకుండా పని చేస్తాం









**ఖమ్మం సూర్య బ్యూరో** టీడీపీ, సీపీఐ.... సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆఫీస్ లకు వెళ్లిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న,అహంకారం లేకుండా ప్రజా పాలనను కొనసాగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం సిటీలోని టీడీపీ,సీపీఐ.... సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా ఆఫీస్ లకు గురువారం రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లి ఆయా పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మద్దతు తెలిపిన పార్టీలకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి టీడీపీ మద్దతు తెలపడం పట్ల ప్రత్యేకంగా మాజీ సిఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుకు తెలుగు తమ్ముళ్లు అలుపెరగకుండా శ్రమించారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అన్ని శక్తులు కలిసి పోరడాయాని మంత్రి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతిహామిని అమలు చేసి తీరుతామన్నారు. సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.శుక్రవారం ఇంద్రవెల్లిలో మరో రెండు గ్యారంటీలను ప్రకటిస్తామన్నారు.కాంగ్రెస్,టిడిపి వేరు కాదని,భవిష్యత్ లో కలిసి పని చేద్దామని పొంగులేటి అన్నారు.తొలుత టీడీపీ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు పూల మాల వేసి మంత్రి పొంగులేటి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిటీ అద్యక్షుకు ఎండీ. జావీద్,రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీపీఐ ఎంఎల్ పార్టీ లీడర్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,గోకినపల్లి వెంకటేశ్వరరావు, గుర్రం అచ్చయ్య,అశోక్, సిపిఐ పార్టీ నుంచి మౌలానా,భాగం హేమంతరావు,టీడీపీ నుంచి కేతినేని హరీష్, పాల్గొన్నారు.

## ఎగ్జామ్ సెంటర్ ను తనిఖీ చేసిన ఇంటర్మీడియెట్ జిల్లా ఆఫీసర్ కె. రవికుమార్

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్.



**ఖమ్మం సూర్య ప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ జనరల్,ఒకేషనల్ స్టూడెంట్స్ కు ఎగ్జామ్స్ గురువారం ప్రశాంతంగా జరిగాయి. రెండు సెషన్ లో ఎగ్జామ్స్ నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 1804 మంది ప్రాక్టికల్ ఎగ్జామ్స్ రాయాల్సి ఉండగా, 1694 మంది స్టూడెంట్స్ అటెండయ్యారు.110 మంది ఆబ్సెంట్ అయినట్లు డి ఐఈఓ కె.రవిబాబు తెలిపారు.35 మంది హెచ్ పిసి,డీఈసి,ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఎగ్జామ్స్ ను పర్యవేక్షించినట్లు తెలిపారు.

## కొలాబ్ ఫైల్స్ ఎన్. ఐ. సి అప్లికేషన్ పై అవగాహన కలిగి ఉండాలి




ఖమ్మం (సూర్య బ్యూరో):కొలాబ్ ఫైల్స్ ఎన్ఐసి వెబ్ ఆప్లీకేషన్ పై అవగాహన పెంపొందించుకొవడం ద్వారా పని సులభతరం అవడమే కాకుండా డెటా సురక్షితంగా ఉంటుందని దీన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాడడం వల్ల కార్యాలయాల్లో పని వేగవంతంగా పూర్తవుతుందని అడిషనల్ స్టేట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి ర్యానిల్ జాన్, సీనియర్ టెక్నికల్ డ్కెరెక్టర్ రాకేష్‌లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల సిబ్బందికి కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ టెక్నికల్ డ్కెరెక్టర్ కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లికేషన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లికేషన్ లో పరిచయ్, జన్‌పరిచయ్ రెండు యూసర్‌లు పొందుపర్చడం జరిగిందని, పరిచయ్ యూసర్ సింగిల్ సైన్ ఆన్ ద్వారా ఈ మెయిల్ ఐడితో ప్రభుత్వ శాఖల ఫైల్స్ వినియోగంకు సులభతరంగా ఉండటమే కాకుండా ఫైల్స్, ఫోల్డర్స్ మెయిల్స్ చేసే అవకాశం ఉంటుందని, గోప్యంగా ఉంటాయని ఎలాంటి సైబర్ హ్యాకింగ్ జరగకుండా సురక్షితంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం జారీచేసిన డిజిటల్ ఐడెంటిటీతో పాటు సహకార డాక్యుమెంటేషన్ వంటి ఆఫీస్ ఈ ఫైలింగ్ ఫైల్స్ విధానంలో ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జనపరిచయ్ ఆప్లీకేషన్ ప్రయివేటు యూసర్ వన్ స్టాప్ ప్రమాణీకరణ సొల్యూషన్, వినియోగదారు వివరాలు, ఫైల్స్, ఫోల్డర్స్ సృష్టించి, నిర్వహించుకోవచ్చుని, పరిశ్రమల అనుకూల ఫార్మెట్‌లకు ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లీకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.శిక్షణా కార్యక్రమంలో ఎన్ఐసి ఐటి మేనేజర్ విజయ్‌ప్రకాష్, జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి రాంప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిణి అరుణ, ఎన్ఐసి సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (1) :**
















పట్టణంలో గల విద్యానగర్ సి ఎస్ ఐ చర్చి ఆవరణలో ఆంధ్ర , తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలను గురువారం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ క్రీడలను ఘనంగా ప్రారంభించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ , ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహద పడతాయనీ, విద్య తో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, పట్టుదల ఉంటే ఏమైనా సాధించవచ్చునని ఆమె అన్నారు. అందులో భాగంగా క్రీడాకారులు అంకిత భావంతో ఆటలు ఆడి విజయాన్ని సాధించాలని, ఆమె క్రీడాకారులకు తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా బీ సీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఏ సమస్య గురించి అయిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ని కలసి ఆ సమస్యను ఆమెకు వివరిస్తే వేణు వెంటనే ఆ సమస్యపై పరిష్కారం అయ్యేంత వరకు కృషి చేస్తారని శ్రీనివాస్ తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ప్రజలు ఆమెకు బ్రహ్మ రథం పడుతున్నారని, నియోజకవర్గ ఓటర్లు స్పష్టమైన తీర్పును ఆమె కు కట్టబెట్టారని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ, గత పాలకులు నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని , అట్టి పాలకులు కేవలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు సేవలు చేసారని ఇప్పుడు అటువంటిది ఏమీ లేదని ,నియోజకవర్గ ప్రజలు అందరూ ఆమెకు సమానులేనని ఏ విషయం పై నైనా వచ్చి, అట్టి విషయాన్ని అట్టి సమస్యను ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే అట్టి సమస్యపై పరిష్కారం చేస్తుందని ఆయన అన్నారు. విద్యానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి ఎమ్మెల్యే వల్లే సాధ్యపడుతుందని ఐదు సంవత్సరాలలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తారని ఆయన అన్నారు. అలానే కాకుండా మహిళలు గ్రామ ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు తదనంతరం ఆమెకు పుష్పం గుర్తించి సెలవులతో ఘనసన్ మనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ సంఘం సెల్ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, ఆర్ డీ ఓ , యం, ఆర్ ఓ,రైతు సమన్వయ సమితి ఖమ్మం జిల్లా సభ్యులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ ,కార్యనిర్వహకులు పాపబత్తిని నగేష్ అంబేద్కర్ నగర్ యూత్ ,భాగం,ప్రభాకర్ చౌదరి, దామాల రాజు , తురాబలి, పరిమి భరత్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శివకుమార్ నాయక్, తోటకూర శేషగిరిరావు, అన్నం రాజు, దేవవరపు అభిలాష్, విజయరావు ,జొన్నలగడ్డ ప్రసాదు , మద్దినేని గోపాల్ రావు, మద్దినేని లోకేష్ ,ఏనుగు సత్యంబాబు, వెంకటేశ్వర్లు ,నోటి కృష్ణారెడ్డి, జిల్లాలో కృష్ణారెడ్డి, గోపాల స్వామి, ఉబ్బన దేవదాసు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ. శ్రీహరి



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 1 రఘునాథపాలెం నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ. శ్రీహరి. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి నేటి దినపత్రిక సూర్య డైరీ ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీహరి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయండి. తమ్మిశెట్టి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)....నరేందర్ మోడీ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలభిస్తున్నారని తిప్పికొట్టేందుకు సంఘటితంగా పోరాడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు తమ్మిశెట్టి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను,కార్మికుల పై చేస్తున్న వివక్షనకు వ్యతిరేకంగా ఖండిస్తూ అఖిల భారత కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఐ,న్యూడెమోక్రసీ, ప్రజపందా నాయకులు హాజరై మాతడినారు. ఈనెల 16 న జరిగే గ్రామీణ భారత బంద్ ను గ్రామ గ్రామాన జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే ఖాసీం జిల్లా నాయకులు చెరుకుపల్లి కుటుంబరావు పిలుపునిచ్చారు.కొణిజర్ల సిపిఎం కార్యాలయంలో జరిగిన వామపక్ష రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు కొమ్మినేని వెంకయ్య రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో సహకరిస్తానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు. పి ఆర్ టి యు కామేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలను ఆవిష్కరించిన సందర్భంలో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పి ఆర్ టి యు చేస్తున్న కృషిని అభినందించారు .రాబోయే కాలంలో పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు పి రాములు, గౌరవ అధ్యక్షులు జైబా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎలమద్దివెంకటేశ్వర్లు ,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు ,ఎస్ నాగిరెడ్డి టి వెంకన్న కే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



## వేపకుంట్ల గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించండి

**మంత్రి తుమ్మలను కలిసిన గ్రామస్తులు**



**రఘునాథపాలెం సూర్యా మేజర్ న్యూస్** ఫిబ్రవరి 1 రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామపంచాయతీ నందు నీటి ఎద్దడి గడిచిన వారం రోజులుగా వేపకుంట్ల గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ పైపులైను నందు త్రాగునీళ్లు రాకపోవడంతో గ్రామంలోని ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు ఇట్టి విషయమై మన ప్రియతమ నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇట్టి విషయాన్ని అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు, రఘునాథపాలెం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అరివికట్ల ప్రేమ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, అరివికట్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ తావు నాయక్ కి ఘన సన్మానం

**పెనుబల్లి అభివృద్ధిలో సర్పంచ్ తావు నాయక్ ముద్ర.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** పెనుబల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. పంచాయతీ గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ తేజవత్ తావు నాయక్, ఉప సర్పంచ్ పానెం నాగేశ్వరావు, పాలకవర్గ సభ్యుల పదవి కాలం ముగిసిన సందర్భంగా పెనుబల్లి మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ తావు నాయక్, రాంలి దంపతులను పెనుపల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పూలమాలలు, శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కోటగిరి సుధాకర్ బాబు మాట్లాడుతూ సర్పంచ్ తాగు నాయక్ పాలకమండలి గడచిన ఐదు సంవత్సరాల్లో పెనుబల్లిని అభివృద్ధి పథంలో నడిపించారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, రైతువేదిక, స్మశాన వాటిక వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కరోనా సమయంలో సర్పంచ్ తాగు నాయక్ సేవలు వెలకట్టలేనివని తన ప్రాణాలు లెక్కచేయకుండా స్వయంగా కరోనా బాధితులకు మందులు, నిత్యవసర వస్తువులు అందించి కరోనా తో మరణించిన వారి అంతిమ సంస్కారాలు నిర్వహించారని సర్పంచ్ గా తన సేవలను నిజాయితీగా నిస్వార్ధంగా పెనుబల్లి ప్రజలకు సేవలు అందించారని ప్రశంసించారు. సర్పంచ్ తావు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి నేటి వరకు తనకి ముందుండి నడిపించిన కోటగిరి సుధాకర్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచ్ గా పానెం నాగేశ్వరరావు సహాయ సహకారాలు అందించారని కోటగిరి సుధాకర్ బాబు నాయకత్వంలో పంచాయతీ పాలకవర్గ వర్గం పెనుబల్లి గ్రామ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను తూచా తప్పకుండా నెరవేర్చగలిగామని అన్నారు. రాబోవు రోజుల్లో గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తామని అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్రా వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్, చీపు వెంకటేశ్వర్లు, మల్లెల సతీష్, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, బెజవాడ కోటి స్వామి, తేల్లూరి నాగేశ్వరావు,మద్దెల పుల్లయ్య, బొర్రా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.కామేపల్లి మండలం సొసైటీ చైర్మన్ తీర్దల చిదంబరం పై అవిశ్వాసం ను ఖమ్మం డిసి ఓ ఆఫీసులో 12 మంది డైరెక్టర్లు వ్యతిరేకంగా ఆయనపై

## 58 జీఓ కింద అప్లై చేసుకున్న వారి ఎంక్వైరీ పూర్తి చేయండి

**బిల్ కలెక్టర్ ల సమావేశంలో కమిషనర్ ఆదర్శ్ సురభి.**



ఖమ్మం సూర్య బ్యూరో ప్రభుత్వ జీఓ 58 కింద ఎవరెవరు అప్లై చేసుకున్నారనే అప్లికేషన్స్ పై ఎంక్వైరీ చేయాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి బిల్ కలెక్టర్ లకు,అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.సిటీలోని మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో రెవెన్యూ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్ లు...సిస్టం ఆపరేటర్ లతో సమావేశం నిర్వహించారు. 58 జీఓ కింద ఇల్లు ఉండి,ఇంటి నెంబర్ లేని వారికి ఇంటి నెంబర్ కల్పించాలని అన్నారు.ఇంటి నంబర్ ఉండి పన్ను కట్టని వారిని,ఇల్లు ఉండి ఇంటి నెంబర్ లేని వారికి ఇంటి నెంబర్ కల్పించాలని...ఇంటి పన్ను కట్టని వారి వద్ద నుంచి పన్ను వసూలు చేయాలని కమిషనర్ తెలిపారు.పర్యవేక్షణ కు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ బృందానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ లీడర్ గా ఉంటారని అన్నారు.ఒక్కొక్క ఆర్ఐ కి 3 టీమ్స్ ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి టీమ్ కు సిస్టం ఆపరేటర్ ను అటాచ్ చేయడం జరిగిందన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో 24 మంది ఉద్యోగులు పని చేయనున్నట్లు తెలిపారు.ప్రత్యేక బృందానికి ప్రాజెక్టర్ ద్వారా కెఎంసి కమిషనర్ అవగాహన కల్పించారు.

## రోడ్డు అక్రమణలపై అదనపు కలెక్టర్ విచారణ...

**అక్రమణలు స్వచ్ఛంధంగా తొలగించాలి**

**- ఆదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశం**




సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 1) మండలంలోని క్రాస్‌రోడ్ లో ఆర్ అండ్ బీ రోడ్డుకు ఇరువైపుల అక్రమణలపై జిల్లా అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్ గురువారం విచారణ చేశారు. కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలోని కారేపల్లి క్రాస్ రోడ్‌లో రోడ్డుకు ఇరువైపుల అక్రమణలు ఉండటం వలన ప్రజలకు, వాహనదారులు ఇబ్బందులకు గురవటమే కాకుండా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనిపై గ్రామస్తులు ఇచ్చిన పిర్యాదుపై పోలీసులు అనేక సార్లు అక్రమణదారులను హెచ్చరించారు. అయినా ఒకరు అక్రమించారని మరోకరు రోడ్డు పైవ్యాపారాలనుసాగిస్తున్నారు. దీనిపై కదిలిన యంత్రాంగం రోడ్డుకు ఇరువైపుల మార్కింగ్ వేసి అక్రమణలను తొలగించాలని నోటీసులు జారీ చేశారు. ఈవిషయమై జిల్లా అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్ కారేపల్లి క్రాస్ రోడ్‌ను సందర్శించి అక్రమణలను పరిశీలించారు. అక్రమణదారులు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఈఈ తదితరులు ఉన్నారు.

## అంతర్గత మార్కుల పరిశీలన



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థుల ఎఫ్ఏ అంతర్గత మార్కులను బృందం పరిశీలించింది. గురుకుల విద్యాలయం, ఏన్కూర్ హై స్కూల్, తదితర ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బిఆర్ పురం హై స్కూల్ హెచ్ఎం హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని సబ్జెక్టులు ఎఫ్ఏలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి రామ్ దాస్, జి శ్రీను, చంద్ర ప్రకాష్, చక్రపాణి, సుభాషిని, కైలాస్ ప్రసాద్, ఉప్పలయ్య, భీమ్ సింగ్ పాల్గొన్నారు.

# ఓ ఆడకూతురు కన్నీటి గాధ






మణుగూరు/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-ఏ ఆడపిల్లకు ఇలాంటి కస్టాలు ఎన్నడూ రావొద్దని ,పిల్ల బాల్య వయస్సులో ఉండగానే తండ్రి మంచాన పడితే వచ్చే కష్టాలు చెప్పటానికి సరిపోవు .వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం ఎస్సీ కాలనీకిలో దళిత కుటుంబానికి చెందిన మేకల రామకృష్ణ ,భాను దంపతులకు ఇద్దరు సంతానం లో బాబు ఒక పాప. ఇటీవల కాలంలో రామకృష్ణ తండ్రి మృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కుని కోల్పోయాడు.. అదే క్రమంలో రామకృష్ణకు ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వెళితే వైద్యపరీక్షలు అనంతరం హై బీపీ ఉండడంతో డాక్టర్ సలహా మేరకు మందులువాడుతున్నాడు. కానీ నెలలు గడిచినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తిరిగి వైద్య పరీక్షలు చేయించగా హై బీపీ కంట్రోల్ కాకపోవడంతో రెండు కిడ్నీలు కూడా పూర్తిగా చేడిపోయాయని వైద్యులు నిర్ధారించగా దానికి వైద్యం ఖర్చు నిమిత్తం రెండు లక్షల రూపాయలు అవుతాయని డాక్టర్లు తెలియజేశారు.వైద్యం చేయించుకోవటానికి ఆర్థిక స్తోమత లేక మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు . రామకృష్ణ.రెండు కిడ్నీలు పూర్తిగా చేడేపోవటంతో డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి రావడంతో బయ్యారం నుండి మణుగూరు దవాఖానకు వచ్చి వైద్యం చేయించుకోవడానికి కనీస ప్రయాణ ఖర్చులు కూడా లేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ దినదిన గండం నూరేళ్లు ఆయుష్షుగా బ్రతుకుతున్నారు . భర్త రామకృష్ణ మంచానికి పరిమితమై కుటుంబ పోషణకు భారమైందని ,భార్య .అపన్న హస్తం ఎవరు ఎవరు అందిస్తారని అని ఎదురుచూస్తుంది. కూలి నాలి చేసుకుని తన కుటుంబాన్ని పోషించే తన భర్త రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోవడం.. తన సంతానం ఇద్దరూ చిన్నారులు కావడం.. మరో పక్కన భర్త ఆరోగ్యం క్షీణించడం మంచానికి పరిమితి కావడం.. కుటుంబ పోషణ చేసుకుందామనుకుంటే గత్యంతరం లేకపోవడంతో తన పిల్లలకు , భర్తకు కడుపునిండా బుక్కెడు అన్నం పెట్టే స్తోమత లేక కన్నీటిని దిగమింగుకొని తన బాధను వెళ్ళబుచుకుంది. ఆమె.తమ కుటుంబ పోషణకు ప్రభుత్వం కానీ, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం అందించాలని ఎదురు చూస్తుంది.ప్రస్తుతం ఉండటానికి నిలువ నీడ లేక రామకృష్ణ భార్య .బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్నామని దాతలు కనికరించాలని వేడుకొంటుంది .తన కన్నీటిని అర్థచేసుకోవాలని బోరున మీడియా ముందు ఏడవసాగింది .పగవాడికైనా ఇలాంటి బాధలు రాకూడదు అంటూ ,కనీసం ఆస్తులు అంతస్తులు లేకపోయినా, ఉండటానికి ఇల్లు కూడా లేదని, భర్త సోదరుడుఇంట్లో తలదాచుకుంటూ ఉన్నామని తమకు కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలకు చేదోడు వాదోడుగా తనకు తోచినంతఎంతో కొంత సహాయపడుతున్నాడని ఆమె తెలిపింది ..దాతలు ఎవరైనా ఉంటె ఈ నెంబర్ కు కాంటాక్ట్ చేసి తమ సహాయాన్ని అందించాలని వేడుకొంటుంది .

## నర్సింగ్ అధికారిగా ఎంపికైన వారికి అభినందనలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్టాఫ్ నర్స్/ నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికైన వారికి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా నియమాక పత్రాలు అందుకొన్నారు. అందులో భాగంగా మండలంలోని రాజాపురం గ్రామానికి చెందిన బొల్లిపోగు గౌతమి, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంట్లం సిహెచ్ఒగా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ స్టాఫ్ నర్స్ గా ఎంపికయ్యారు. వారు నియమాక పత్రాలను హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో అందుకున్నారు. ఈ సందర్భంగా రాజాపురం గ్రామంలో స్టాఫ్ నర్స్ గా ఎంపికైన గౌతమిని గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం చిరకాల కోరిక నెరవేరిందని, నోటిఫికేషన్ విడుదలైన నాటినుండి తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ఉద్యోగం సంపాదించడానికి ముఖ్య కారకుడు తన భర్త శివకుమార్, కుటుంబ సభ్యులు, స్నేహితులన్నారు. స్టాఫ్ నర్స్ నియమాక పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా తీసుకోవడం ఎంతో ఆనందదాయకంగా గర్వంగా ఉందని ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎర్రగుంట పిహెచ్సి పరిధిలోని పెంట్లం సిహెచ్ఓ గా వరప్రసాద్ విధులు నిర్వహిస్తూ స్టాఫ్ నర్స్ పరీక్షలకు సంసిద్ధమయ్యానని, తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన పిహెచ్సి వైద్యురాలు ప్రియాంక, తన్మై లకు కుటుంబ సభ్యులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రణాళికతో పరీక్షలకు సంసిద్ధం కావాలని అప్పుడే విజయం సాధించవచ్చు అన్నారు. పిహెచ్సి పరిధిలో పెంట్లం సిహెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ కు స్టాఫ్ నర్స్ కు ఎంపికైనందుకు పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపి ప్రతి ఒక్కరూ తనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ ప్రారంభం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అల్పాహారం( స్నాక్స్) పంపిణీ ని గురువారం గురుకులాల మాజీ ఆర్సి షేక్ బురాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఆర్సి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని, ఈ రెండు నెలలు విద్యార్థులు చరవాణి, ఆటలకు దూరంగా ఉండాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరై ఉత్తీర్ణ శాతం పెంచాలన్నారు. విద్యార్థులకు పది పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతిరోజు స్నాక్స్ ను పూర్వ విద్యార్థుల సహకారంతో అందజేస్తామన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నాక్స్ ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు షేక్ బురాన్, సుగ్గల నరసింహారావు, జంగాల శ్రీనివాసరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు స్నాక్స్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఆ కార్యక్రమానికి పాఠశాలలో పనిచేసిన మాజీ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తుల సహకారంతో శాశ్వత నిధిని ఏర్పాటు చేసి వచ్చే వడ్డీతో స్నాక్స్ అందిస్తామన్నారు ఎవరైనా దాతలు ఉంటే సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణశాతం పెంచే విధంగా 100 శాతం ఉపాధ్యాయులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంఎస్ చైర్మన్ యాదల జమలయ్య, గ్రామ పెద్దలు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,రాష్ట్రంలో ఏజెన్సీ జీవో నెంబర్ 3 ప్రకారం పదోన్నతులు బదిలీలు చేపట్టాలని టీఎస్ డిటిఎఫ్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు గురువారం తెలిపారు.టేకులపల్లి మండల కేంద్రం లో టీఎస్ టి టి ఎఫ్ వ్యవస్థాపకుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గృహం లో ఆ సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బి. ఫుల్ సింగ్ అధ్యక్షతన గురువారం నిర్వహించినట్లు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్. లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు. ఏజెన్సీ లో జీవో నెంబర్ 3 ప్రకారం పదోన్నతులు, బదిలీలు జరపాలని, పెండింగ్ డి ఎ లు విడుదల చెయ్యాలని, సి.పి.ఎస్ ను రద్దు చెయ్యాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని, కేజీబీవీ పాఠశాలల సిబ్బంది జీతాలు విడుదల చెయ్యాలని, పాఠశాల ల లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు భూక్యా. శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి. వాంకుడోత్. రమేష్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ జి. బన్సీలాల్, జిల్లా కోశాధికారి. ఎం . బాలు, జిల్లా నాయకులు, యుగేందర్, రమేష్, మంగీలాల్,మండల ప్రధాన కార్యదర్శి. టి. రాంకిషన్, కార్యదర్శులు ఎల్. లక్ష్మణ్, బాలాజీ, గొర్య, సురేష్, సక్రం, మోహన్, మహిళా కార్యదర్సులు బి. విషుప్రియ రాథోడ్, బి. రాధ, ద. పార్వతి, బీ. శాంతితదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 3న బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భద్రాచలం లో జరగనున్న టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశమునకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు . పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ . కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు. ముఖ్య అతిథులుగా హాజరవుతారని బిఆర్ఎస్ పార్టీ నేత రావులపల్లి రాంప్రసాద్ తెలిపారు.ఈనెల మూడవ తేదీన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.. అనంతరం రావుల పల్లి మాట్లాడారు.ఇప్పటికే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై .వాటి అమలుపై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు ప్రజలకు అప్పుడే అర్థమవుతుందని. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం ఖాయమని పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గులాబీ సైన్యం కృషి చేసే విధంగా జరిగే సన్నాహా సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు. ఆకోజు సునీల్ కుమార్. తాండ్ర నరసింహారావు. కోటగిరి ప్రబోధ్ కుమార్. కోలా రాజు. డానియల్ ప్రదీప్. కాపుల నవీన్ .తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలి.బి బిజెపి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య సమస్యలపై పాల్వంచ మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ మేనేజర్ కి గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాల్వంచ పట్టణం లోని 24 వార్డు ల్లో సుమారు 60 కాలనీలు ఉన్నాయని చాల ప్రాంతాలల్లో పారిశుధ్య పనులు జరగటం లేదన్నారు. పాల్వంచ పారిశ్రామిక ప్రాంతం కావడంతో రోజురోజుకు పట్టణం విస్తరించుకుంటుందని, జనాభా పెరుగుదల తోటి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు నూతన కాలనీలు ఏర్పడ్డాయ న్నారు. పాల్వంచ పట్టణానికి సరిపడ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు లేక పోవడం తో పాల్వంచ పట్టణం లో కోట్ల రూపాయల తో నిర్మించిన రోడ్లు డ్రైయిన్ లు కొద్దీ రోజులకే పాడౌతున్నాయన్నారు. ముఖ్యంగా పాల్వంచ లోని అన్ని ప్రాంతాలకు చెందిన డ్రైయిన్ లు మట్టి తో నిండి పోయివున్నాయని పాల్వంచ ప్రధాన జాతీయ రహదారి కి రెండు వైపుల ఉన్న కాలనీ ల్లో, మార్కెట్ ఏరియాల్లో మున్సిపల్ సిబ్బంది రోజు పారిశుధ్య పనులు చేస్తున్నా రే తప్ప అన్ని ఏరియాల్లోని మురికి కాలువలు మట్టి తో నిండి ఉన్న వాటిని పట్టించుకోవడం లేద న్నారు. దానివలన స్లామ్ ఏరియా ల్లో కాలువల్లో మట్టి నీరు నిల్వ ఉండటం తో పందులు, దోమల బెడద విపరీతంగా ఉందని వాటివలన ప్రజలు జబ్బుల పాలు అవుతున్నారన్నారు. తక్షణమే పాల్వంచ మున్సిపాలిటీ పరిధి లోని అన్ని కాలనీ లలో ఉన్న డ్రైయిన్ లు శుభ్రం చేసి బ్లీచింగ్ చలించాలని కోరారు అదేవిధంగా లక్షల రూపాయలు పెట్టి ప్రభుత్వం పాల్వంచ మున్సిపాలిటీకి కొనిచ్చిన రోడ్లు శుభ్రం చేసే మిషిన్ తో పాల్వంచ జాతీయ రహదారి మాత్రమే శుభ్రం చేస్తున్నారని దమ్మపేట సెంటర్ నుండి శ్రీనివాస కాలనీ మలుపు వరకు ఉన్న డబుల్ రోడ్డు కూడ శుభ్రం చెయ్యాలని కోరారు. పాల్వంచ లో అన్ని ప్రాంతాలల్లో పారిశుధ్య పనులు జరగాలంటే పారిశుధ్య కార్మికుల సంఖ్య కూడ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్, రాష్ట్ర మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పాల్వంచ పారిశుధ్య విభాగం లో పని చేస్తున్న కార్మికుల సంఖ్య పెంచాల్సిందిగా కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మనుపురి ప్రభాకర్ ,గంధం ప్రసాద్ గౌడ్ ,లట్టి మురళి ,మాలోత్ ప్రశాంత్ నాయక్,బత్తుల వెంకటేశ్వర్లు ,గంధమల్ల కిరణ్ గౌడ్ ,అశోక్ ,విజయ్ ,రామి నాయుడు ,రాము ,నరసింహా లు పాల్గొన్నారు.

# కార్యదర్శుడు







అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్ )–ఎన్నో ఏళు ్లగా తమ అధీనంలో ఉన్నటువంటి స్వంత స్థలాల్లో ఇంటి నిర్మాణంకోసం అనుమతులు అడుగుతుంటే ససేమిరా కుదరదు అంటూ బుకాయిస్తూ కాలం సాగదీస్తున్న అశ్వారావుపేట కార్యదర్శిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి . పంచాయితీ కార్యనిర్వాహక అధికారిగా అశ్వారావుపేట వచ్చినప్పటినుండి ఈయన దగ్గర పైసలుంటేనే పనులు జరుగుతాయంటూ విమర్శలు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఇంటి నిర్మాణానికి అనుమతులు కావాలంటూ పంచాయితీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకుండా ఉండటం పేదరికమే కారణమా అంటూ వాపోతున్నారు స్థానిక ప్రజలు .ఐదేళ్లుగా మంజూరు చేసిన ఇంటినెంబర్లపై ఆరా తిస్తె అసలు నిజాలు బయటకు వస్తాయంటున్నారు మేధావులు. తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేపించటంలో కార్యదర్శి ప్రమేయం పుష్కలంగా ఉందంటున్నారు స్థానికులు .ఈ అధికారి చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కరుణించటం లేదని గ్రీవెన్స్ లో మొరపెట్టుకుంటే విచారణకు వచ్చిన డిఎల్ పి ఓ అధికారి సర్వే అనంతరం మీరు అర్హులే పై అధికారులకు నివేదికను ఇచ్చి మీకు తప్పకుండ ఇంటి నెంబర్లు, పంపు కనెక్షన్లు మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పినట్లు సదరు బాధితులు పేర్కొంటున్నారు. సర్వే కు వచ్చి వెళ్లి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికి మంజూరు చేయకపోవటంతో అసహనానికి గురవుతున్నారు. కొత్త కలెక్టర్ మేడం వచ్చారు ఇప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందేమోనని గ్రీవెన్స్ కు వెళితే అక్కడ న్యాయం జరగటం లేదని మొరపెట్టుకుంటున్నారు. ఈ పంచాయితీ అధికారికి ఉన్నత అధికారి అండదండలు పుష్కలంగా ఉండటం వల్లనే తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని, అదే కాకుండా నేటి నుండి పంచాయితీ పాలకవర్గం పదవీకాలం కూడా ముగిసింది ఇంకేం తనకు అడ్డు అదుపులు అసలు ఉండవు అని గుసగుసలాడుతున్నారు .కోకొల్లలుగా అశ్వారావుపేట పంచాయితీలో ఆరోపణలు వస్తున్నా కూడా జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదేంటని అందరూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉన్నపుడు బాధితులు నేరుగా జిల్లా కలెక్టర్ తో తమ సమస్యను చెప్పుకోవటానికి, పరిష్కరించుకోవటానికి ప్రతివారం జిల్లా కలెక్టరేటులో ప్రజావాణిని ఏర్పాటు చేయటం జరుగుతుంది .అన్ని ఆధారాలు ఉన్న కూడా ప్రజా వాణిలో తమ గోడు చెప్పుకున్న పరిస్కారం కాకపోతే ఎంచేయాలంటూ మనోవేదనకు గురవుతున్నారు బాధితులు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మేడం తమ గోడును పట్టించుకుని అశ్వారావుపేట పంచాయితీ కార్యదర్శి కి సంబంధిత శాఖ ఉన్నతాధికారికి గల సాన్నిహిత్యంపై ఆరా తీసి, తమదైన సమస్యను పరిష్కరించాలని సదరు బాధితులు కోరుకుంటున్నారు.

# జీ.వో.76 ద్వారా పట్టాల ప్రక్రియ ప్రారంభించాలి



**– బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్ )– :కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసం ఉంటూ యాజమాన్య హక్కులు లేని వారి కోసం ప్రవేశ పెట్టిన జీ.వో.76 ద్వారా ఇంటిపట్టా కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయ డిఆర్ఓ రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఇళ్ళులు నిర్మించుకొని ఇంటిపట్టాలు లేని వారి కోసం ఎన్ని జీ.వో లు ప్రవేశ పెట్టినా నిజమైన పేదలకు ఇంటిపట్టా అందని ద్రాక్షల మిగిలిపోతుందని విమర్శించారు.ఎన్నికలకు ముందు పట్టాల పంపిణీ అంటూ హడావుడి చేసి,వందలాది మంది పట్టాల కోసం చలాన్లు కూడా కట్టారని తెలిపారు.అయితే కొంతమందికి మాత్రమే సర్వే నిర్వహించి ఎన్నికల కోడ్ అంటూ ఆన్లైన్ ప్రక్రియ నిలిపి వేయడం మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలని,అదేవిధంగా ప్రభుత్వ స్థలాలకు దరఖాస్తు చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# భారీ వాహనాలకు రేడియం స్టిక్కర్లు కచ్చితంగా వేయవలసిందే

**–భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసు.**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):– రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు రోజుకు ఒక ప్రాంతంలో వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు.. ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్ ,కూనవరం రోడ్డు ,చర్ల రోడ్డు ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనల పై వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలసి భద్రాచలం లారీ అసోసియేషన్ వారితో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు... అనంతరం ఎస్సై శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, లారీలకు కచ్చితంగా రేడియం స్టిక్కర్లను వేసి వాహనాలు నడపాలని దానితో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అవగాహన సదస్సులో లారీ ఓనర్ డ్రైవర్లకు రేడియం స్టిక్కర్లపై అవగాహన కల్పించారు... భారీ వాహనదారులు రేడియం స్టిక్కర్లు ఉపయోగించకపోతే వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై ఎం శ్రీనివాస్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యా మహాప్రభు మా వార్డుపై జాలి చూయించండి : కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి

**-శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు అయినా పూర్తికాని హిందూ స్మశాన వాటిక**

**- నిర్మాణం లేక కిందనే కూర్చొని పిండ ప్రధానం చేస్తున్న వార్డు ప్రజలు**

**-ఎందుకు ఇంత పక్ష పాతం చూపిస్తున్న అధికారులు..?**



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–గొల్లగూడెం 16వ వార్డు హిందూ స్మశాన వాటిక ఉందని అధికారులు ఎప్పుడు స్పందిస్తారనే ఆలోచన వార్డు ప్రజల్లో మొదలైందని స్థానిక కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి చెపుతున్నారు .స్మశాన వాటికలో కనీస వసతులు టాయిలెట్సు, కనీసం సమాధి అయ్యాక స్నానాలు చేయడానికి మంచినీటి సౌలభ్యం, పిండ ప్రదానం చేయడానికి సరైన సౌకర్యం కూడా లేకుండా చుట్టుపక్కల ఉన్న వార్డు ప్రజలు ఏం చేయాలో అర్థం కాకుండా దహన సంస్కారాలుచేయటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు . ఇప్పటికైనా మన జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి వెంటనే వార్డులో ఉన్న హిందూ స్మశాన వాటికను అందులో ఉన్న ఇబ్బందులను గుర్తించి వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా వార్డు ప్రజల తరపున రాజకుమారి కోరారు.

# పాల్వంచ బస్టాండ్ దుర్గంధం

**-ప్రయాణీకులు ఇక్కట్లు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ దుర్గంధం తో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..బస్టాండ్ లో చెత్తా, చెదారంతో మొత్తం దుర్గంధం వెదజల్లుతూ,నాసికాలు భరించలేని దుర్వాసనతో అవస్థలు ఎదుర్కుంటున్నారు.ప్రతి రోజు వేల మంది ప్రయాణీస్తున్నా అపరిశుభ్రంగా,బస్టాండంతా చెత్తతో నిండి వుండడం వల్ల తప్పని పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రయాణిస్తూ దుర్వాసనను భరిస్తున్నారు.ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బస్టాండ్ ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

# రెవెన్యూ అధికారులు ఇచ్చిన స్థలంలోనే పంచాయతీ భవన నిర్మాణం జరగాలి.





-వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ లో నూతనంగా బాలాజీ నగర్ గ్రామపంచాయతీ భవనం నిర్మించుటకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో20 లక్షలు మంజూరు అయి ఉన్నాయని, ఈ సందర్భంగా ఎమ్మార్వో రెవెన్యూ అధికారులు నూతన గ్రామ పంచాయతీ నిర్మించుటకు సంజయ్ నగర్ లోని జిపి కార్యాలయం ఎదుట 609 సర్వేనెంబర్ గల భూమి లో 5 కుంటల స్థలమును పంచాయతీ సర్పంచ్ పాయం స్వాతి సంతకంతో కూడిన తీర్మానం తో పంచనామా చేసి హద్దులతో కూడిన స్థలాన్ని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వడం జరిగిందని, అట్టి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి నీలిమ రెడ్డి టేకోవర్ చేశారని ఇల్లందు వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఘాజి, బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు నిమ్మల రాములు అన్నారు. ఈ ఐదు గంటల స్థలములో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం స్వాతి మరికొందరు కబ్జా చేసి గుడిసెలు వేశారని, అట్టి స్థలంలో ఇల్లు కట్టకుండా స్థానిక ఎమ్మార్వో నిలుపుదల చేయించారని పేర్కొన్నారు. బుధవారం సర్పంచ్ పాయం స్వాతి పంచాయతీ సెక్రెటరీ నీలిమా కబ్జాదారులకు కొమ్ము కాసి రెవిన్యూ అధికారులు హద్దులు పెట్టిన తీర్మానం చేసి ఇచ్చిన స్థలంలో కాకుండా ప్రైవేట్ స్థలంలో ట్రైబల్ ఇంటి స్థలాల్లో స్వయంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చే గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మించుటకు శంకుస్థాపన చేయించడం ఆయన చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. శంకుస్థాపన చేసిన స్థలం పంచాయతీ భవన నిర్మాణానికి అసలు ఏమాత్రం సరిపోదని వారు అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇట్టి స్థలంపై విచారణ జరిపి రెవెన్యూఅధికారులు చూపిన స్థలంలోని పంచాయతీ భవ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తక్షణమే609 సర్వేనెంబర్ గల ఐదు గుంటల భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఇట్టి ప్రభుత్వ భూమిని నూతన గ్రామపంచాయతీ నిర్మించుటకు ఇప్పించవలసిందిగా స్థానిక ఎమ్మార్వో కు పై అధికారులకు తెలిపామని ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇట్టి విషయాన్ని ఇల్లందు మండల రెవెన్యూ అధికారి, డిపిఓ, భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ లకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణానికి రెవెన్యూ అధికారులచే పంచనామా చేసి ఇచ్చినటువంటి స్థలం పత్రాలను జతపరచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పెద్దలు నలమెల శంకర్, అరికాల రాజయ్య, భూక్యకోటి, లకావత్ హరిలాల్, బోడ లోక్యా ,మీసం పార్వతి, వాసం లక్ష్మి, ఆర్ నాగేశ్వరావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సహాయ కార్మిక శాఖ అధికారి కి సీఐటీయు అధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నోటీస్ అందజేత



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఫిబ్రవరి 16 దేశ వ్యాపిత ఒకరోజు సమ్మె సందర్భాన్ని పురస్కరించుకొని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫీసర్ కు గురువారం సమ్మె నోటీసును అందించా రు. అనంతరం కామ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ బిల్డింగ్, షాప్ ఎంప్లాయిస్, పెట్రోల్ బంక్, సినిమా హాల్స్, హమాలి,హాస్పిటల్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగాలకు సంబంధించిన కార్మిక వర్గం ఫిబ్రవరి 16న ఒకరోజు సమ్మెలోకి వెళుతుందని సదరు సంబంధిత అధికారికి సమ్మె నోటీసు ను అందించామని అయన తెలిపారు. కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లౌకికవాదాన్ని తుంగలో తొక్కి మతవాద రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. 29కార్మిక చట్టాలను రద్దు చేసి 4కోడ్లు తెచ్చారని,కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు గాక రైతులు వ్యవసాయ, ఉపాధి హామీ పథకం కూలీలు గ్రామీణ బందు కు పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం నేత ఆ లేటి కిరణ్ కుమార్, పవన్ పాసి,వెంకన్న, దానియల్,రాములు, ఎస్ కృష్ణ,కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10, 11 తేదీలలో బి ఆర్ ఎస్ నియోజవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ.**

**-ముఖ్య అతిథులుగా మంత్రి హరీష్ రావు, ఎంపీ కవిత, రేగా కాంతారావు హాజరు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ ఆధ్వర్యంలో ఇల్లందు క్యాంపు కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కళకళలాడిన ఆ కార్యాలయం నేడు వెల వెల పోయింది. ఐదేళ్ల టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాలనలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో సొంత భవనం అంటూ టిఆర్ఎస్ పార్టీకి లేకపోవడంతో అత్యంత బలం కలిగిన క్యాడర్ మచ్చుకు సైతం కనబడడం లేదు.అచేతనావస్థలో ఉన్న పార్టీ క్యాడర్ కు మరల జవసత్తాలు, పూర్వవైభవం కల్పించడం కోసం ఈ నెల 10 11 తేదీలలో ఇల్లందు లో బి ఆర్ ఎస్ నియోజకవర్గ సమావేశం జరుపనున్నామని, ఈ నియోజకవర్గ పార్టీ సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ కవిత, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరు కానున్నట్లు గురువారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ తెలిపారు.

## ప్రభుత్వ ఆస్పటల్‌లో సానిటరీ వర్కర్స్ పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి

**- సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు**



పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్) - ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్నా శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, సూపర్డెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరావు , డాక్టర్ సోమరాజు దొర లకుసిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డాక్టర్ రవి బాబు కాంట్రాక్టర్ తో చరవాణిలో మాట్లాడి ఒక నెల జీతం రెండు రోజుల్లో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ అనంతరం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత అక్టోబర్ నవంబర్ డిసెంబర్ జనవరి నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ప్రతి నెల ఐదో తారీకు జీతాలు ఇవ్వాల న్నారు. యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నామని వారు వెంటనే స్పందించి శానిటరీ. సెక్యూరిటీ. కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్ ఏఐటీయూసీ నాయకులు శనగరపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, ఉప్పు శెట్టి రాకేష్, వైయస్ గిరి, శానిటరీ సిబ్బంది దుర్గ, స్వరూప రాణి. నాగ లక్ష్మి. రుక్మిణి.కుమారి, సుజాత, హుస్సేని, దుర్గా ప్రసాద్, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఐక్యంగా హక్కులకై పోరాడుదాం:**

**-ఐఎఫ్ టీ యూ**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - భవన నిర్మాణ కార్మిక సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) అనుబంధ సంఘం ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (బి ఒ సి)మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు ఎర్రం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచలోని నటరాజ్ సెంటర్లో అడ్డా మీద జరిగిన జనరల్ బాడీ లో శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా భవనం నిర్మాణంలో పనిచేస్తున్నామని మాకు ఆధార్ కార్డు ప్రతిపాదికన ఎలాంటి రుసుము లేకుండా ఇన్సూరెన్స్ ఇవ్వాల న్నారు. అలాగే కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు అయ్యేటట్టు చేయాలని ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ ఐడి కార్డు ప్రభుత్వమే ఇవ్వాలని వారు కోరారు. భవనిర్మాణ కార్మికులను ఎక్కువగా చదువుకోని వారు మాత్రమే ఉన్నారని అందువలన ఈ ప్రభుత్వ ఇన్సూరెన్స్ ల గురించి వారికి తెలియదని వారికి ప్రభుత్వమే ఆధార్ కార్డు తీసుకొని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కార్మికుడికి కార్మికురి కుటుంబానికి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా ఉండాలని అలాగే 55 సంవత్సరాలు దాటినా ప్రతి కార్మికుడికి లోన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.రాత్రింబవళ్లు కష్టపడి రక్తం ధారబోసి ప్రాణాలను పణంగా పెట్టి ఆకాశం ఎత్తు భవనాలను కడితే ఉంటానికి గుడిసె కూడా లేని వారు చాలామంది ఉన్నారని అలాంటి వారందరికీ ఖాళీగా ఉన్న ప్రభుత్వా స్థలాలను ఇవ్వాలని ఇంటి నిర్మాణం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు.భవన నిర్మాణ కార్మికులు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ప్రతి కార్మికుడు ఐడి కార్డు ఇన్సూరెన్స్ ఉండే విధంగా చూసుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు రాము, రాంసింగు, బావసింగు ,పవన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇప్ప చెట్లు అంతరించిపోకుండ కాపాడుకోవాలి

-భద్రాచలం ఐటిడి ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):ః గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించే, ఇప్పపువ్వు చెట్లను విరివిగా పెంచి ఇప్ప చెట్లు అంతరించిపోకుండా కాపాడుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం లోపలి ఆవరణలో ఇప్పపువ్వు మొక్కలను, యూనిటీ అధికారుల సమక్షంలో ఆయన నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఇప్ప చెట్టు ద్వారా వచ్చే ఇప్పపువ్వు ,ఖండంతరాలకు పేరు ఉన్న శ్రీ సీతారామ చంద్రుల వారి ప్రసాదంలో కూడా వినియోగిస్తారని, ఇప్పపువ్వు ద్వారా గిరిజనులు మూడు నెలల పాటు జీవనోపాధి పొందుతారని, అలాగే ఇప్పపువ్వు సేకరణ చేసిన తర్వాత వాటిని ఎండబెట్టి జీసిసి కి విక్రయించి గిరిజనులు ఆర్థిక స్వాలంబన దిశగా ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నారని, అలాగే గిరిజనులు ఇప్పపువ్వు ద్వారా ఇప్ప నూనె కూడ తీస్తారని, ఇప్పనూనె వలన దీర్ఘకాలిక రోగాలకు ఉపయోగిస్తారని, ఎన్నో లాభాలు ఉన్న ఇప్పపువ్వు సేకరణను గిరిజనులు సేకరించి ఆర్థికంగా బలోపేతం కావడానికి ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులు ఇప్పపువ్వు చెట్ల అవసరాలను తెలుసుకోవడానికి ఐటిడిఏ పరిసరాలలో, బయట లోపల మొక్కలను నాటి వాటిని సంరక్షించి వాటి ఎదుగుదలకు కృషి చేయడంతో పాటు చెట్ల ప్రాముఖ్యత గురించి గిరిజనులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ ఓ సురేష్ బాబు, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏటీడీఓ నరసింహారావు, మేనేజర్ ఆదినారాయణ, చిట్టిబాబు, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



# మినీ అంగన్వాడీల నుంచి డబ్బులు వసూలు చేస్తే శాఖ పరమైన చర్యలు

**-క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**
**- జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత.**



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- మినీ అంగన్వాడీల నుంచి డబ్బులు వసూలు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలు గా అప్ గ్రేడ్ చేసిన విషయం విదితమే. నేటి జనాభా పెరుగుదలను, కుటుంబాల పెరుగుదలను అనుసరించి మినీ అంగన్వాడీలు పిల్లలకు పౌష్టికాహారం అందజేత తో పాటుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కూడా అందించాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి వారు చేసే సేవలో ఉన్న కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం మినీ అంగన్వాడీల నుంచి మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేస్తూ వేతనాలను కూడా పెంపు చేసినట్లు తెలిపారు. ఇది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చర్య అని, దీనివలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 626 మినీ అంగన్వాడీలు మెయిన్ అంగన్వాడీలు గా మారాయన్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ల సమక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్ లకు అందచేయడం జరిగిందని తెలిపారు . అయితే కొందరు దళారులు మేమే ఈ పని చేయించామంటూ తాము చేయటం వల్లే వారికీ ఈ ప్రమోషన్స్ వచ్చాయంటూ మినీ అంగన్వాడీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పలు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఏ అంగన్వాడీ కార్యకర్త కూడా ఎటువంటి దళారులకు , వ్యక్తులకు ఎటువంటి పైకం ఇవ్వరాదని, ఇది మీ కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం మీకు ఇచ్చిన కానుక అని , కావున ఏ అంగన్వాడీ కార్యకర్త కూడా ఎవరికీ డబ్బులు చెల్లించవద్దని ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని తెలియచేశారు. ఒకవేళ ఎవరైనా వారిని డబ్బులు ఇవ్వవలసిందిగా అడిగినచో జిల్లా సంక్షేమ అధికారి వారి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఒకవేళ డబ్బులు అడిగిన వారు శాఖకు సంబంధించిన అధికారులు అయితే వారిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి తక్షణమే వారిని విధుల నుండి సస్పెండ్ చేసేలా చర్యలు తీసుకుంటామని బీ ఒకవేళ బయట వ్యక్తులు , దళారులు అయితే వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగినట్లు సమాచారం ఉంటే ఆధారాలతో 8639969322 నంబర్ కు పిర్యాదు చేయాలని ఆమె తెలియచేశారు.

## తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్

**- కూనంనేని సాంబశివరావు.**



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామాన్ ప్రవేశ పెట్టిన ఓటాన్ అన్ అకౌంట్ బడ్జెల్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ విభజన సందర్భంగా పొందుపర్చిన బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ఊసే లేదని పేర్కొన్నారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించకుండా యాక్సిల్ అండ్ వీల్ అనే పరిశ్రమను స్థాపిస్తామని చెప్పి కంది తుడుపు చర్యలకు ప్రయత్నిస్తున్నారని, వాటికి నిధులు కేటాయించలేదని అన్నారు. కాళేశ్వరానికి జాతీయ హెూదా ప్రకటించలేదని, ఇప్పుడు పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ప్రకటించకపోవడంతో తెలంగాణ పట్ల కేంద్రం చిన్నచూపు చూపుతున్నదని వారన్నారు. కేంద్రం తీసుకొచ్చిన పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు, రుణమాఫీ తదితర అంశాలపట్ల ఢల్లీలో 13 నెలల పాటు ఆందోళన చేసిన రైతులకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నేడు బడ్జెట్లో వారికి సంబంధించిన కేటాయింపు లేకపోవడం నమ్మించి మోసం చేయడమే అవుతున్నదని కూనంనేని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకం ఉన్నా సామాన్యరైతులకు చేరడం లేదని, దానికి కూడా బడ్జెట్లో కోత విధించారని అన్నారు. పేదరికం నుండి 250 మిలియన్ల ప్రజలను తీసుకొచ్చామని చెప్పడం హాస్యాస్పదమని, పదేళ్ళలో ఒక ఇళ్ళు కూడా ఇవ్వని కేంద్రం నేడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అర్హులైనవారందరికి ఇండ్ల కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. స్వయం సహాయక మహిళలకు సహాయం చేయలేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇది ముమ్మాటికి ఎన్నికల బడ్జెట్గానే ఉన్నదని వారన్నారు.

**-వైరుధ్యాల బడ్జెట్:**

ఒకవైపు 2041 వరకు పేదరికం కనపడకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన కేంద్రం తాజా బడ్జెట్లో దానికి విరుద్ధంగా వ్యవహరించిందని సాంబశివరావు అన్నారు. గతంలో కార్పోరేట్ ట్యాక్సీలు భారీ తగ్గించి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా అదే విధానాన్ని అవలంభిస్తున్నారన్నారు. పేద, మధ్యతరగతి ఇచ్చే సబ్సిడీలను భారీగా కోత విధించారని విమర్శించారు. గత బడ్జెట్లో ఆహార, ఎరువులు, పెట్రోలియం సబ్సిడీలో రూ 4.13 లక్షల కోట్లు కేటాయించగా వచ్చే బడ్జెట్లో 3.70 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడమేంటే రూ. 43 వేల కోట్లు కోత విధించారని మండిపడ్డారు. పేదరికం తగ్గించడమంటే ఇదేనా అని నిలదీశారు. రెండేళ్ళ క్రింద ఉపాధి హామీ పథకానికి రూ. 90,860 కోట్లు కేటాయించి, వచ్చే రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అప్పులు సైతం విపరీతంగా పెరిగాయని, భారతదేశ అప్పులు రూ. 168.3 లక్షల కోట్లకు చేరుకుంటుందని, గత బడ్జెట్ కంటే రూ 16 లక్షల కోట్లు అధికమన్నారు. ఒకవైపు ఎన్నడూ లేని విధంగా ద్రవ్యోల్భణం, నిరుద్యోగిత రేటు పెరుగుతుంటే అందుకు విరుగుడు చర్యలు కాకుండా సబ్సిడీలపై, ఉపాధి హామీపై కోత విధించడమంటే వైరుధ్యాల బడ్జెట్ అన్నారు.

## టేకులపల్లి లో ఘనంగా పంచాయతీ పాలకవర్గ వీడ్కోలు సభ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - టేకులపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం ఐదు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా టేకులపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం వీడ్కోలు సన్మానం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడా సరిత, ఉప సర్పంచ్ కటుకోజ్వల సురేష్ కుమార్ టేకులపల్లి పంచాయతీ వార్డు సభ్యులు నోముల భానుచందర్, జి. బాబు, తోటకూరి చిట్టెమ్మ ,యం లాలయ్య,జి సుచిత్ర,తాటి రవి, విజయ, కమల,కవిత, కార్యదర్శి కిరణ్, యం పి టీ సి అప్పారావు, వెల్లదండి సత్యనారాయణ, హాజీ , కల్తీ సత్యనారాయణ,పాల్గొన్నారు.

## ఐటీడీఏ పిఓ ను కలిసిన కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ అంత రో పాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా టీం



భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్): - భద్రాచలం ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఆదివాసి గిరిజన కుటుంబాల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటి తరానికి నేర్పిస్తూ ఆదివాసి గిరిజనులు మంచి ప్రవర్తనతో జీవిస్తున్నారని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధన సంస్థ, అంతరో పాలాజికల్, సర్వే ఆఫ్ ఇండియా సభ్యులకు తెలిపారు.గురువారం తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులపై కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధనా సంస్థ, అంతరోపాలాజికల్, సర్వే ఆఫ్ ఇండియా సాంస్కృతిక శాఖ బృందం వారు తన చాంబర్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన కుటుంబాల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక సాంప్రదాయాల గురించి సర్వే చేయడానికి వచ్చిన బృందం సభ్యులకునుఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆదివాసి గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు వైద్య చికిత్సల కొరకు , స్వయం ఉపాధితో జీవించడానికి నిరుద్యోగులైన గిరిజన యువతి ,యువకులకు ఆర్థిక వేసులుబాటు కల్పించడంతో పాటు ,నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు కల్పించడం కొరకు వృత్తి శిక్షణలు ఇప్పించడం, గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల కళాశాలలు, గురుకుల పాఠశాలలు, అధునాతన హంగులతో నిర్మాణం చేపట్టి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి,వారి విద్యాభివృద్ధికి చక్కటి మెనూతోపాటు అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, మారుమూల గిరిజన గ్రామాలలో నివసించే గిరిజనులు అటవీ ఫలాలు సేకరణ, మధ్య దళారులు దోపిడీ లేకుండ నేరుగా జి సి సికి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామని, పేద గిరిజన రైతుల సంక్షేమం కొరకు కరెంటు, మోటార్లు, బోరు బావులు ఇప్పించడం జరిగిందని, నిరుపేదలైన గిరిజనులు చేపల వృత్తి ద్వారా జీవనోపాది పొందుతున్న గిరిజనులకు సొసైటీలు ఏర్పాటు చేసి, వారికి సబ్సిడీపై చేపల వృత్తికి సంబంధించిన సామాన్లు , అమ్ముకోవడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఆదివాసి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలు మధ్య దళారుల ప్రమేయం లేకుండ నేరుగా వారికే చెందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటూ గిరిజన సంక్షేమానికి పాటుపడుతున్నామని ఆయన బృందం సభ్యులకు తెలిపారు. అనంతరం, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధన సంస్థ, అంతరోపాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇన్వెస్ట్ గెట్ కార్యాలయం, జగదల్పూర్ అధికారి డాక్టర్ పి ఎస్ రంగసాదు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు గ్రామాలలో నివసిస్తున్న, గిరిజన ప్రజలపై పలు అంశాలపై పరిశోధన చేయటం జరిగిందని, 17 జనవరి 24 నుండి 31 జనవరి 24 వరకు మొత్తం 12 గ్రామాలు అనగా 6 చత్తీస్గడ్, ఆరు తెలంగాణ గ్రామాలను పర్యటించమని, ఈ గ్రామాలలో నివసిస్తున్న ప్రజల యొక్క ఆచార వ్యవహారాలు వారి భాష, వైవిధ్యాల గురించి, వారి కట్టుబాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలు, సరిహద్దు అవతల నివసిస్తున్నటువంటి రాష్ట్రాల ప్రజలతో సంబంధం బాంధవ్యాలు పిల్లలు పండుగలకు సంబంధించిన సమాచారము గ్రామస్తుల నుండి సర్పంచులు, పూజారులు, పటేళ్లు, అంగన్వాడీ టీచర్లు ,ఉపాధ్యాయుల సహకారంతో చాలా దిగ్విజయంగా సర్వే చేశామ తెలిపారు...ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, బృందం సభ్యులు అనుపం దత్త, రాంబాబు, మౌనిక దేవి, డాక్టర్ లికె చంద్రడోల్, ప్రాంజలి రామ్ టేకి, రిషి కొల్పన్ రైస్, కోసం రత్నాకర్పలే, సంజనేర్ బేరా, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్ల మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పది గ్రామపంచాయతీలు ఉన్నాయని, అన్నపురెడ్డిపల్లి, మర్రిగూడెం, తొట్టిపంపు, పంచాయతీలకు ఎంపీడీవో డి అన్నపూర్ణ, అబ్బుగూడెం, గుంపెన, పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలకు మండల పంచాయతీరాజ్ అధికారి ని, నరసాపురం, పెంట్లం పంచాయతీలను తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, భీముని గూడెం, ఊటుపల్లి పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ ను నియమించినట్లు తెలిపారు. శుక్రవారం నుండి గ్రామ పంచాయతీలను ప్రత్యేక అధికారులు పరిపాలిస్తారని వారికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.



## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల గురువారం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధులు కేటాయించిన ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామపంచాయతీల యొక్క పదవీ బాధ్యతలు చేపట్టాలని చెప్పారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అంశంపై ఎంపిడివోలు, ఎంపీవో లు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గ్రామ పంచాయతీల పాలక మండలి పదవి కాలపరిమితి ముగిసినందున ఫిబ్రవరి 2వ తేదీ నుండి గ్రామ పంచాయతిల పరిపాలన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తక్షణమే పదవీ బాధ్యతలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# గిరిజన బిడ్డకు స్టాఫ్ నర్స్ ఉద్యోగం



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండలం కోక్యతండ గ్రామానికి చెందిన భానోత్ మౌనిక లంబాడి సామాజిక వర్గానికి చెందిన యువతీ ఉద్యోగాల పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించడం కష్టం గా ఉన్న పరిస్థితిలలో పేద కుటుంబం నుంచి వచ్చినటువంటి ఎన్నో కష్ట నష్టాలను అధిగమించి స్టాఫ్‌నర్స్‌గా ఉద్యోగం సాధించడం తన ఊరిలో అందరూ ప్రశంసించడం సంతోషకరంగా ఉందని భానోత్ మౌనిక వెల్లడించింది. భానోత్ మౌనిక తల్లి రజియా. తండ్రి బానోత్ రాములు (లేటు) తండ్రి లేకపోయినా కష్టపడి చదువుకున్న మౌనికకు ఉద్యోగం రావడం తన తల్లికి ఆనందానికి అవధులు లేవని చెప్పుకొచ్చారు.

# వార్డుల్లో మంజూరైన కరెంటు పోల్స్ ను తక్షణమే నిర్మించాలి

**–డ్యామేజి శిథిలావస్థలో ఉన్న కరెంటు పోల్స్ ను తక్షణమే తొలగించాలి**





కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్లో వివిధ కరెంటు పోల్స్ మీద డ్యామేజి పగిలిపోయి ప్రమాదంగా మారి న పింగాణి ఇన్సులేటర్స్ ను మార్చి కొత్తవి వేయించడం జరిగింది. అదేవిధంగా లైట్లు వెలగనివి మార్చి కొత్త లైట్లు కూడా వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా ప్రతి వార్డుకి 15 కరెంటు పోల్స్ మంజూరు చేయటం జరిగిందని వాటిని తక్షణమే నిర్మించాలన్నారు. అదేవిధంగా వార్డులో డ్యామేజీ శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న కరెంటు పోల్స్ ను తక్షణమే తొలగించాలని, ప్రజలకు కరెంటు సమస్య రాకుండా లైట్లు పోయిన వెంటనే కొత్త లైట్లు వేయాలని ,నాణ్యమైన విద్యుత్తును 24 గంటలు వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు ఏర్పాట్లు చూడాలని విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న నిర్వహించబోయే కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి- సిఐటియు.



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) –నిర్మాణ రంగ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 1996 చట్టాన్ని మరియు 1979 వలస కార్మికుల సంక్షేమ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా నిర్మాణ రంగ కార్మికుల సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా భద్రాచలం పట్టణంలో పెయింటర్లు కార్పెంటర్లు మార్బుల్ , టైల్స్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. అనంతరం నాయకులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 1996 చట్టానికి లోబడి ఏర్పాటైన రాష్ట్ర నిర్మాణ రంగ సంక్షేమ బోర్డులను రక్షించుకోవాలని అందుకు పోరాటమే మార్గమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు పొందుతున్నారని అంతటి కీలకమైన నిర్మాణరంగ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించటం అన్యాయమని సిఐటియు పేర్కొన్నది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను అనుసరిస్తూ కార్మికుల యొక్క సంక్షేమాన్ని విస్మరిస్తుందని పేర్కొన్నారు... దేశంలో 84 శాతం మంది ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని నిజ వేతనాలు 20% మేర తగ్గాయని ఆర్థిక గణాంకాలు పేర్కొంటున్నాయనితెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను కార్మిక సంక్షేమాన్ని పక్కనపెట్టి మతం ప్రాతిపదికన దేశ ప్రజలను ముక్కలు చేయటానికి పూనుకుంటుందని విమర్శించారు రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామిక హక్కులను సైతం కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటుందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మత భావాల ప్రాతిపదికన పాలన సాగించాలని ప్రయత్నిస్తుందని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని సిఐటియు పేర్కొన్నది. ప్రజలను మతం ప్రాతిపదికన విడగొట్టుకుంటూ చీలికలు చేస్తూ కార్మిక హక్కుల్ని రద్దు చేస్తూ బిజెపి పాలన పెట్టుబడిదారులకు అనుకూలంగా సాగుతుందని పేర్కొన్నారు...తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డులో పెండింగ్ లో ఉన్న క్లైమ్లనులను పరిష్కారం చేయాలని సంక్షేమ బోర్డులో ఉన్న నిధులన్నీ కార్మికుల కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే ముడి సరుకు పై ఇష్టానుసారంగా విధించిన పనులను తగ్గించాలని డిమాండ్ చేశారు.. ఈ సమావేశం లో నిర్మాణరంగ కార్మికులు సిఐటియు నాయకులు జాకీర్ ,చిన్నరాజు, అప్పారి రాము, అను గోజు మధు, చాట్ల శ్రీను, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి 99 శాతం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ఏరియాలో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి 99 శాతం తీయగలిగామని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం నాడు స్థానిక జి ఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆనంద్ మాట్లాడారు. జనవరి నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను తెలుపుతూ జనవరి–2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.80 లక్షల టన్నులకు గాను 4.74 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 99 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.84 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.59 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.63 లక్షల టన్నులు మొత్తం 4.06 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా జనవరి నెలలో 50 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ తొలుత ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ను సందర్శించారని, అక్కడ జరుగుతున్న పనితీరు, బొగ్గు ఉత్పత్తి పట్ల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న "గ్రామీణ బంద్"రైతాంగం సిద్ధం కావాలి



**–సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా రైతులు గ్రామీణ బంద్ చేపట్టాలని సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, ప్రజాపంథా పార్టీల అనుబంధ రైతు సంఘాలతో ఏర్పాటైన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు కాసాని ఐలయ్య, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, అన్నవరపు సత్యనారాయణ మాట్లాడారు. చారిత్రాత్మక రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వక హామీ ఇచ్చి ఆ హామీని అమలుచేయకపోగా వ్యవసాయరంగాన్ని, సహకార రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని, రైతులపై పెట్టన కేసులు ఇప్పటివరకు ఉపసంహరించలేదని, మృతి చెందిన 750 రైతుకుటుంబాలకు పరిహారం అందించలేదని ఆరోపించారు. ఉపా చట్టం పేరుతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వామపక్షాల పోరాటంతో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రలు చేస్తున్నారని, బడ్జెట్టులో కోతలు విధిస్తూ వ్యవసాయ రంగాన్ని అదోగతిపాలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్‌ఎఫ్సి, సిసిఐ, నాపెడ్ సంస్థలను ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో రైతాంగానికి సంబందించిన 18 డిమాండ్లు పేర్కొంటూ 16న జరిగే గ్రామీణ బందులో రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో రైతు సంఘాల నాయకులు బుర్ర వెంకన్న, కొండబోయిన వెంకటేశ్వర్లు, కల్లూరి కిశోర్, నాయిని రాజు, బానోత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి కొత్త కమిటీల రద్దు ప్రకటనలు అవాస్తవం, అసత్య ప్రచారం.

**ఖండించినఐఎన్టియుసి నేషనల్ సెక్రెటరీ జనప్రసాద్.**



కోప్తాగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఐఎన్‌టియుసి కొత్త కమిటీల రద్దు ప్రకటనలు అవాస్తవమని, అసత్య ప్రచారమని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్న ఐఎన్‌టియుసి నేషనల్ సెక్రెటరీ జనప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఐఎన్‌టియుసి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాలుగు ఏరియాలలో ఐఎన్టియుసి కార్మిక సంఘం ఘనవిజయం సాధించిందన్నారు. ఈ విజయంలో ఐఎన్ టి యుసి పాత, కొత్త కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో విజయకేతనం ఎగరవేశారన్నారు. కార్మిక సంఘాన్ని విజయ బావుటాలో కీలక భూమి పోషించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని.. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి చేస్తున్న వారి కుట్రలో భాగంగా కొత్తగా ప్రకటించిన కమిటీలను రద్దు చేస్తున్నట్టు అసత్య ప్రచారాలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఆరోపణలు అసత్య ప్రచారాలు పునరావృతం అయితే కనుక వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి చౌకబారు అసత్య ప్రచారాలు, ప్రకటనలు మానుకోవాలని కార్మికుల పక్షాన నిలబడే నాయకుడిని నాయకత్వం బాధ్యులను నియమించిందని. ప్రతి నిత్యం కార్మికుల పక్షాన నిలబడి, కార్మికుల సమస్యలను తన సమస్యలుగా భావించి సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లే నాయకుల పక్షాన ఐఎన్ టి యుసి కొత్తగూడెం ఏరియా కార్మిక నాయకులు బాధ్యులకు మాపూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు సింగరేణి సంస్థలో ఐఎన్టియుసి కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, నటరాజ్, కుమార్, గోపు కుమార్, విప్లవరెడ్డి, విజేందర్ ,సకినాల సమ్మయ్య, జెల్లీ కిరణ్,మోహన్ రెడ్డి, గోల్కొండ నవీన్, పోచం శ్రీనివాస్ ,వెజ్జాల శ్రీనివాస్, రాజశేఖర్,రమాకాంత్, జె. రవి, కుంచెం వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, ఆనంద్, నరేష్ టీఎస్, శంకర్, మోహన్ రావు ,ఓంప్రకాష్, అశోక్ ,ప్రేమ్, పొన్నాల కృష్ణమూర్తి, భరత్, భాను, మధుసూదన్ కోటేశ్వరరావు , రమేష్, ముత్తయ్య, స్వామి, నరసింహారావు,పాషా ,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక అసమానతలకు ఆజ్యంపోసిన బడ్జెట్

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక అసమానతలకు ఆజ్యంపోసే విదంగా ఉందని, ఈ బడ్జెట్లో ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ బడ్జెట్ ద్వారా ఎలాంటి ప్రయత్నం జరగలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. గురువారం పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టి మధ్యంతర బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమి లేదని, మెరుగైన భవిష్యత్తుకు సంబందించిన ఎలాంటి వాగ్దానాలు లేవని, వచ్చే పూర్తి బడ్జెట్టులోనైనా వీటిపై కేంద్రం దృష్టి సారించాలన్నారు. ఉద్యోగాలు సృష్టించే ప్రయత్నం ఈ బడ్జెట్టులో లేకపోవడం వాళ్ళ యువత నిరాశ చెందుతున్నారని, ద్రవ్యోల్బణం ఎదుర్కోవడానికి, భవిష్యత్తు నిర్మించడానికి ఎలాంటి ప్రణాళిక లేదని విమర్శించారు. ఈ బడ్జెట్ కేవలం పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ శక్తులకు సంతోషకరమైన బడ్జెట్ మాత్రమేనని, పేద, మధ్యతరగని వర్గాలకు, యువతకు ఎలాంటి ప్రయోజనం లేని బడ్జెట్ అని పేర్కొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం వార్షిక క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా పలు పంచాయతీలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల నరసింహారావు, మండల నాయకులు వేముల రమణారావు, మరకల లక్ష్మారెడ్డి, చింతం నరసింహారావు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని వితరణ చేసిన వైస్ ఎంపీపీ దారా..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ల ఆధ్వర్యంలో అల్పాహారాన్ని వితరణ చేశారు. ఈ క్రమంలోనే పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సుకై పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచాలని లక్ష్యంతో పాఠశాలలోనే అల్పాహారాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ దిశలోనే విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారాన్ని వితరణ చేసే క్రమంలో నిత్యం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి కోరారు.



## వివాదాస్పద స్థలమును పరిశీలించిన పంచాయతీ సెక్రటరీల బృందం







చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ హైకోర్టు వారి సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి ఆదేశానుసారం మండలపరిధిలోని నందాతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కోర్టు కేసు వివాదంలో ఉన్న కర్రి కోటేశ్వరరావు మాలోత్ శ్రీను వివాదాస్పద స్థలాన్ని ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే కొరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు మూడు బృందాలుగా విడిపోయి ఒక్కొక్క బృందానికి ఇద్దరు సెక్రటరీలు ఒక గుమస్తా స్థానికుల ఆధారంగా మొత్తము 14 ఎకరాల 8 గంటల మొత్తం స్థలాన్ని కూడా ఇండ్ల నిర్మాణము, సింగిల్ గది నిర్మాణము ఖాళీ ప్రదేశాలను గుర్తించి సర్వే చేసి నిర్దేశించిన ఫార్మాట్ నందు వాటి యొక్క వివరములను నింపటం జరిగినది. దీనికి సంబంధించిన ఫోటోగ్రఫీ, డాక్యుమెంట్లు అన్నిటిని కూడా సేకరించారు. సేకరించిన సమాచారం మొత్తాన్ని కూడా చుంచుపల్లి తాసిల్దార్ నేతృత్వంలో షీల్డ్ కవర్లో జిల్లా కలెక్టర్కి సమర్పించనున్నారు. గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ శ్రీకాంత్, అశోక్, కిషోర్, సురేష్, నేతృత్వంలో తాసిల్దార్ పానేం కృష్ణ, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, ఆర్ఐ మంగ్యా, సర్వేయర్ నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శులు కే.సత్యనారాయణ, భాష హనుమంతు, ఎన్సిహెచ్.రఘు, జర్పుల రవికుమార్, కుర్ర కార్తీక్, ఉపేందర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు.

## పంచాయితీలకు ప్రత్యేక అధికారులు

టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – గ్రామపంచాయితీలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయితీ పాలనకు ప్రత్యేక అధికారులను నియమించారు. గురువారం టేకులపల్లి మండలంలో ఉన్న 36 గ్రామపంచాయితీలకు నేటి నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన సాగనున్నది. మొత్తం 36 గ్రామపంచాయితీలకు 17 మంది ప్రత్యేక అధికారులుగా అడిషనల్ కలెక్టర్ నియమించారు. గంగారం, చింతోనిచెలక, మేళ్లమడుగు గ్రామపంచాయితీలకు ఏఓ అన్నపూర్ణ. బోడు, ఆర్సీపేట,ఎర్రాయిగూడెం గ్రామపంచాయితీలకు ఎంపీఓ గణేష్ గాంధీ, టేకులపల్లి, దాసు తండా పంచాయితీలకు ఎంపీడీఓ వీరబాబు, గోలియతండ, బేతంపూడి పంచాయితీలకు తాసీల్దార్ కృష్ణవేణి,గొల్లపల్లి, శంభూనిగూడెం డా.సంతోష్, బర్లగూడెం,కొప్పురాయి డీటి ముత్తయ్య, మొక్కంపాడు, పెట్రాం చెలక సీతమ్మ, బిల్లుడుతండ,చంద్రుతండ పార్వతి, ముత్యాలంపాడు క్రాస్రోడ్, ప్రెగళ్లపాడు కె.ఎం.తార, కిష్టారం, లచ్చగూడెం సలార్, తడికలపూడి, తావుర్యతండ రాంబాబు, కోయగూడెం, మద్రాస్ తండ నవీన్ కుమార్, చింతల్లంక, కొత్తతండ(పి) స్వాతి, బద్దుతండ, సులానగర్ సుజిత, రోళ్లపాడు, 9వమైలుతండ రమేష్, కొత్తతండ జి.రాంపురం బుజ్జి కన్నయ్య, సుక్కల బోడు, కుంటల్ల దేవా లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలో పంచాయతీలలో పాలన సాగుతుంది.

## ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా గెలిచిన టిఎస్ యుటిఎఫ్ నాయకులు



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)– నూతన సంవత్సరంలో మండల విద్యాశాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. ఉపాధ్యాయులకు సిడబ్ల్యూఎస్ఎన్ ట్రైనింగ్ చేసినందుకు గాను ఐదు సీసీఎల్ మంజూరు చేయాలని,మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు ల్యాండ్ రికార్డ్స్ భూ వివరాలు రికార్డు అందించాలని కోరారు. అదేవిధంగా ఐచ్చిక సెలవు(ఆప్షనల్ హాలిడే)పై మండల మొత్తం యూనిట్ గా చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, డిప్యూటేషన్ గురించి కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి వైఖరి మార్చుకోవాలని ఎం ఇ ఓ కు టీఎస్ యుటిఎఫ్ టేకుల పల్లి మండల నాయకులు ప్రాతినిధ్యం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు. ఉపాధ్యక్షులు బి.మాన్సింగ్. కోశాధికారి బి.రాంజీ ,మండల కార్యదర్శులు రాంచందర్, వీరన్న, బి.మంగీలాల్, బి.నాను, జోస్పిన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే దేయంగా కేంద్ర బడ్జెట్

**– రూ.29/– లకే భారత్ రైస్ పథకం అద్భుతం**

**– బిజెపి జిల్లా అధ్యక్షులు కే.వి.రంగాకిరణ్**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – దేశంలోని పేదలు, మధ్యతరగతి వర్గాల అభివృద్దే దేయంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.వి.రంగా కిరణ్ అన్నారు. గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు, మౌలిక సదుపాయాలకు కల్పనకు పెద్దపీట వేశారన్నారు. ముఖ్యంగా దేశంలో అత్యధికంగా ఉన్నటువంటి పేదలను దృష్టిలో పెట్టుకొని సబ్సిడీతో 29 రూపాయలకే భారత్ రైస్ పేరుతో బియ్యాన్ని అందించడం చాలా సంతోషకరమన్నారు. గత పదేళ్ళుగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అనేక మంది పేదలకు ఇల్లు నిర్మించుకున్నారన్నారు. నరేంద్ర మోడీ సారధ్యంలో చేపట్టిన సంస్కరణ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణ యుగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి - ఎస్.జె.కె.అహ్మద్



– క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు –కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహకులు.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- యువత క్రీడల్లో రాణించాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్ పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీ లోని క్రీడా మైదానంలో గత వారం రోజులుగా ఎన్విఆర్ క్రికెట్ కప్ సూపర్ సెవెన్-2024 సీజన్-1 ఆధ్వర్యంలో యంగ్ బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మొదటిరోజు పాల్వంచ పట్టణ ఎస్ఐ రాము ప్రారంభించగా క్రీడాకారులు ఉత్సాహంగా ఆడి తమ ప్రతిభను చాటారు. గురువారం టోర్నమెంట్ చివరి రోజు పోటీలలో గెలుపొందిన విజేతలు ఆచార్య-7 విన్నర్స్ గా నిలిచి వారికి ప్రైజ్ మనీ 30 వేలు నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు ఎస్.జె. కె. అహ్మద్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం రన్నర్స్ గా నిలిచిన ఈగల్ -7 పాల్వంచ టీం కి ములకలపల్లి ఆర్ఐ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ నాయకులు ఓలపల్లి రాంబాబు ప్రైజ్ మనీ రూ.10 తో గెలుపొందిన టీం లకు నగదు తో పాటు ట్రోఫీలో అందజేశారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పాల్వంచ పట్టణ కాంగ్రెస్ యువజన నాయకులు కొమర్రాజు విజయ్ మాట్లాడుతూ ఈ పోటీలకు పూర్తి సహకారాలు అందించిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపి మరెన్నో విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్కార్, అభి తేజు, రేగడి అభిరామ్, తాజ్, ఎస్కే అమీర్, నిఖిల్, హేమంత్, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ కృషి ఫలితంగా కార్మికులకు సీఎంపిఎఫ్ అన్ లైన్ సేవలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- భారతీయ మజ్దూర్ సంఘ్ కృషి ఫలితంగా సింగరేణి కాలరీస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్-పెన్షన్ సేవలు ప్రారంభించినట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపినట్లు ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు నాయని సైదులు అన్నారు. బొగ్గు గనుల శాఖ మాత్యులు ప్రహ్లాద్ జోషి ఆన్లైన్ సేవలను ప్రారంభించినట్లు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ సీఎం పి ఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి వెల్లడించినట్లు వారు తెలిపారు. ధన్‌బాద్, ప్రత్యేక ప్రతినిధి. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లో ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ కోసం ఆన్‌లైన్ సర్వీస్ పోర్టల్ ని బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బుధవారం ఢిల్లీ నుండి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, బొగ్గు కంపెనీల సీఎండీలు, సీఎంపీఎఫ్‌వో కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారనీ చెప్పారు. ఇది చిరస్మరణీయమైన, చారిత్రాత్మకమైన రోజనీ, ఇప్పుడు బొగ్గు గని కార్మికులు తమ ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ గురించి ఆన్‌లైన్‌లో బటన్‌ను నొక్కడం ద్వారా సమాచారాన్ని పొందగలుగుతారనీ, ఎం పి ఎఫ్ ఓ ఇచ్చిన సమాచారంలో, కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా కృషి కారణంగా, సీఎం పిఎఫ్ఓ పారదర్శకంగా, క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం, మెరుగైన రికార్డు నిర్వహణ కోసం ఇది ఒక ముఖ్యమైన ప్రయత్నం అని చెప్పబడిందనీ అన్నారు. భవిష్యత్తులో తన సభ్యులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి కట్టుబడి ఉందని, భారతీయ మజ్దూర్ సంఘ్ కృషి ఫలితంగా ఆన్ లైన్ మెరుగైన సేవలు అందుతున్నాయని కార్మికులకు ఆయన తెలిపారు.

## నాయకులు కార్యకర్తలు ఎంపి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

**– మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్, కెటిఆర్ఎస్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధికంగా ఎంపి స్థానాలు గెలుస్తామని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పాల్వంచ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు స్వగృహంలో జరిగిన మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో వనమా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు పార్లమెంం ఎన్నికలకు సిద్దంగా ఉండాలని, ఈ నెల 3వ తేదీన కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్‌పిచైర్మన్ చంద్రశేఖర్‌రావు, జెడ్‌పిటిసి బరపాటి వాసుదేవరావు, ఎంపిపి మడి సరస్వతి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌విఆర్‌కె.ఆచార్యులు, సొసైటి వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు...వీరే..





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – జనవరి 31వ తేదీతో గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం పూర్తి అవ్వడంతో గ్రామ పంచాయతీల పర్యవేక్షణకు గురువారం పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు మండల అభివృద్ధి అధికారి ఆర్‌సి హెచ్.నాగేశ్వరరావు తెలిపారు. దమ్మపేట గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో ఆర్‌సి హెచ్.నాగేశ్వరరావు, మల్కారం, పెద్ద గొల్లగూడెం, రాచురుపల్లి, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారిగా పంచాయతీరాజ్ అధికారి శ్రీధర్‌ని నియమించారు. అదేవిధంగా ఆకినేపల్లి, అల్లిపల్లి, మందలపల్లి, మారప్పగూడెం గ్రామపంచాయతీల అధికారిగా పంచాయతీరాజ్ అధికారి డి.రామారావు, బాలరాజుగూడెం, జగ్గారం, పార్కలగండి, పట్వారిగూడెం పంచాయతీల ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ అధికారి జి.గోపాల్‌రావు, గణేష్‌పహాడ్, గున్నేపల్లి, మొద్దులగూడెం, తాటిసుబ్బన్నగూడెం గ్రామ పంచాయతీల అధికారిగా.. మండల విద్యాధికారిణి కే.లక్ష్మి, ఆర్లపెంట, అంకంపాలెం, పూసుకుంట గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా, మిషన్ భగీరథ అధికారి కే.కృష్ణసాగర్‌ని, నాచారం, నాగుపల్లి, సీతారాంపురం గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డిని, జమీందారుబంజర్, కొమ్ముగూడెం, లింగాలపల్లి గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో ఆర్‌సిహెచ్ నాగేశ్వరరావు, గండుగులపల్లి, మొండి వర్రె, శ్రీరాంపురం, తొట్టిపంపు గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారిగా మిషన్ భగీరథ అధికారి టి.శ్రీనివాస్‌ని వడ్లగూడెం, ముష్టిబండ, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా.. ఇరిగేషన్ శాఖ అధికారి టి.నాగేంద్రలను యమించినట్లు మండల అభివృద్ధి అధికారి ఆర్‌సి.హెచ్‌నాగేశ్వరరావు తెలిపారు..

## ఎలక్ట్రికల్ పనిచేసేప్పుడు ఎస్ఓపి, ఎస్ఎంపి పాటించాలి

**– ఎలక్ట్రికల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమంలో డిఎంఎస్ ఆనందవేల్**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఎలక్ట్రికల్ పని చేయనప్పుడు ఎలాంటి అజాగ్రత్తగాలకు లోన్ కాకుండా ప్రతి ఉద్యోగి ఎస్ఓపి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్), ఎస్ఎంపి (సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్)లను పాటిస్తూ మరి ముఖ్యంగా లాగౌట్, ట్యాగ్ అవుట్ లను వాడుతూ పనులను చేయాలని సౌత్ సెంట్రల్ జోన్ డి.ఎం.ఎస్ ఎస్.ఆనందవేల్, సూచించారు. గురువారంన కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో .వర్క్ షాప్ ఆన్ ఎలక్ట్రికల్ సేఫ్టీ పై ఇంజనేర్స్, మేనేజర్‌తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ వర్క్స్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆనందవేల్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్ వాడినప్పుడు వాటి యొక్క పూర్తి వివరాలను తెలుసుకొని వాడవలసిందిగా తెలియజేశారు. ముఖ్యంగా ఎక్విప్మెంట్ యొక్క బ్యాటరీ లైఫ్ ఎక్స్పైరీ డేట్, పనితీరును తెలుసుకొని పనులను మొదలు పెట్టుకొనవాల్సిందిగా ఏమాత్రం అజాగ్రత్తగా ఉండకూడదని సూచించారు. తద్వారా వారు రక్షణతో పనిచేయడమే కాకుండా వారి తోటి వారిని కూడా రక్షణతో పని చేయించినట్టుగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (సేఫ్టీ) కే.గురవయ్య, ఏరియా జనరల్ మేనేజర్ ఏం.షాలెంరాజు, జిఎం (ఈ ఎం) వర్క్ షాప్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్గ్రా.జీ.ఖీఠఓస్త్రవతీఖుశ్రీస, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియాలోని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మేనేజర్‌లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – నవంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికలలో గజ్వాల్ నియోజకవర్గం నుంచి గెలుపొంది గురువారం శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ సీఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరై కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**– ఈ నెల 8వ తేదీన ఆలయంలో రుద్రహోమం**

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాలమేరకు గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**– ఈ నెల 8 న ఆలయంలో "రుద్రహోమం"**

ప్రతి మాసములో మాసశివరాత్రి రోజున జరిగే "రుద్రహోమం" ఈ నెల 08 తేదీన ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించనున్నారు. ఈ రుద్రహోమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాను కలుగచేయును. ఈ రుద్రహోమంలో పాల్గొను భక్తులు రూ.1,516/- లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనగలరు. పూర్తి వివరములకు ఫోన్ నెం.9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించగలరు.

## కెటిపిఎస్ ఆద్వర్యంలో క్రీడాకారులకు హాకీ కిట్ అందచేత



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – టిఎస్ జెంకో ఇంటర్ ప్రాజెక్ట్స్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే కెటిపిఎస్-7వ దశ క్రీడాకారులకు చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు రూ.30 వేల విలువగల హాకీ కిట్‌ను అందచేశారు. ఈ సందర్భంగా హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు మేనేజర్‌గా బూర్గుర విజయభాస్కర్ రావు వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులకు యాజమాన్యం యొక్క పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. హాకీ టోర్నమెంట్‌లో విజయం సాధించి ట్రోఫీలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు, డిఈ ఎస్ఎన్ఎస్.శేఖర్, ట్రేజరర్ ఎన్ఎల్‌కె.ప్రసాద్, కెటిపిఎస్-5, 6 దశల జనరల్ సెక్రటరీ టి.వీరస్వామి పాల్గొన్నారు.